ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -139 పేజీలు - 08 వెల - 04/- శనివారం 8 మార్చి 2025

## ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు

# కేబినెట్ ఆమోదం...

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ




**పవన్, లోకేశ్, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు**

- ముగిసిన ఏపీ కేబినెట్ సమావేశం...
- పంచాయతీ రాజ్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం
- రాజమండ్రిలో అగ్రికల్చర్ కాలేజి ఏర్పాటుకు ఉచిత భూ కేటాయింపు
- రాజమండ్రిలో ఓల్డ్ హేవ్ లాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపు
- టూరిజం ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం
- సీతంపేట ఎంఎస్ఎంఈ పార్కుకు ఉచిత భూ కేటాయింపు
- డీపీవోల క్యాడర్ క్రమబద్ధీకరణపై ప్రతిపాదనలకు ఆమోదం
- పౌర సేవలు ప్రజలకు నేరుగా అందేలా కేడర్లో మార్పులకు ఆమోదం

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ మంత్రివర్గ భేటీకి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, ఇతర శాఖల మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కీలక బిల్లులు, ప్రతిపాదనల గురించి ఈ కేబినెట్ భేటీలో చర్చించారు. ప్రైవేటు వర్సిటీల చట్ట సవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం లభించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. వైద్య ఆరోగ్య శాఖలో ప్రతిపాదనలకు కూడా కేబినెట్ పచ్చజెండా ఊపింది. 372 సివిల్ సర్జన్ పోస్టులు భర్తీ చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదించగా... మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక, మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 దుకాణాలు కేటాయించాలన్న నిర్ణయానికి కూడా ఆమోదం లభించింది.


2లో

# డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు

- ఏడు రాష్ట్రాల సీఎంలకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ లేఖ
- డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో అసంతృప్తి
- బాహాటంగా వ్యతిరేకిస్తున్న స్టాలిన్
- 22న చెన్నైలో జాయింట్ యాక్షన్ సమావేశం
- వైసీపీ, బీఆర్ఎస్ లకు కూడా ఆహ్వానం



మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-
లోక్ సభ స్థానాల పునర్ విభజన (డీలిమిటేషన్) అంశం దక్షిణాది రాష్ట్రాల్లో కాక పుట్టిస్తోంది. డీలిమిటేషన్ జరిగితే దక్షిణ భారతదేశంలో లోక్ సభ సీట్ల సంఖ్య తగ్గుతుందని.... జనాభా ఎక్కువగా ఉండే ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్ సభ స్థానాల సంఖ్య పెరుగుతుందని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ డీలిమిటేషన్ కు మిగతాది 2లో...

# గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

### పాల్గొననున్న ప్రధాని మోడీ



గాంధీనగర్, మార్చి 07, ఆంధ్ర ప్రగతి :- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్ లోని నవ్‌సారీ జిల్లాలో నిర్వహించబోయే ఉమెన్స్ డే వేడుకలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీసులే భద్రత కల్పించనుండటం విశేషం. ప్రధాని పాల్గొనే ఈ కార్యక్రమంలో కేవలం మహిళా పోలీసు సిబ్బందితో భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నటుమిగతాది 2లో...

### మంత్రి నారా లోకేశ్ సమక్షంలో

# టాటా పవర్ ఎంవోయూ

- ఏపీలో భారీ పెట్టుబడులకు
- టాటా పవర్ ఆసక్తి
- ఒప్పందంపై సంతకాలు చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు,
- టాటా పవర్ ప్రతినిధులు
- చంద్రబాబు విజన్ కు అనుగుణంగా ఎంవోయూ చేసుకున్నామన్న లోకేశ్



2లో

# దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే...

- డీలిమిటేషన్‌పై ఇండియా టుడే సదుస్సులో రేవంత్ రెడ్డి
- దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని వెల్లడి
- ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రంలోనూ అధికారంలో లేదని వివరణ
- ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని వ్యాఖ్యలు


2లో

# జనసేన తరపున నాగబాబు నామినేషన్

- వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు
- నాగబాబు అభ్యర్థిత్వాన్ని సమర్థించిన లోకేశ్


2లో

# జనసేనలో పిఠాపురం వైసిపి మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిక**

అమరావతి, మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-
వైసీపీలో ఉన్న కొందరు ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, కీలక నేతలు, ప్రజాప్రతినిధులు ఇలా.. చాలా మంది ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి.. కూటమి పార్టీలో చేరుతున్నారు.. ఇప్పటికే టీడీపీ, జనసేన, బీజేపీలో పలువురు నేతలు చేరిపోయారు.. ఇక, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు కూడా జనసేనలో చేరిపోయారు.. గతంలోనే వైసీపీకి రాజీనామా చేసిన ఆయన.. ఈ నెల 3వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయ్యారు.. ఈ సందర్భంగామిగతాది 2లో...




# ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా?

### : షర్మిల విమర్శలు

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ ఇచ్చిన కూటమి
- జిల్లా స్థాయి వరకే పరిమితం అంటూ తాజాగా వెల్లడి
- ఇది మోసం చేయడమేనంటూ షర్మిల విమర్శలు



2లో

### విపక్ష హోదా

# వైకాపా హక్కు

- బాబు సంపద సృష్టి గాలి మాటలు
- వద్ద బొత్స ఘాటు విమర్శలు


2లో

# ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఇప్పుడు కండిషన్ అప్లై అంటారా?

## : షర్మిల విమర్శలు



అమరావతి, మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-
ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కచ్చితంగా అమలవుతుందని, అయితే ఏ జిల్లా మహిళలు ఆ జిల్లాలోనే ఉచితంగా ప్రయాణించేందుకు అర్హులు అని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనడం తెలిసిందే. దీనిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏరు దాటేంత వరకు ఓడ మల్లన్న... ఏరు దాటాక బోడి మల్లన్నలా కూటమి ప్రభుత్వ తీరు ఉందని మండిపడ్డారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని ఊదరగొట్టి ఓట్లు వేయించుకున్నారని, ఇప్పుడు కండిషన్ అప్లై అనడం దారుణం అని షర్మిల విమర్శించారు. "మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం జిల్లా స్థాయి వరకే పరిమితం అని చెప్పడం మోసం. అమలు చేయాలన్న చిత్తశుద్ధి లేక ఇలాంటి సాకులు చెబుతున్నారు. ఆదిలోనే యూటర్న్ తీసుకోవడం అంటే ఇదే మరి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 9 నెలలు దాటినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేశారు. రాష్ట్రాల్లో పర్యటిస్తూ విహార యాత్రలు చేశారు. పథకం అమలుకు ముందే ఇన్ని నిబంధనలు పెట్టిన ఈ ప్రభుత్వం... రేపు పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చే సరికి నియోజకవర్గం, మండల పరిధి వరకే ఫ్రీ అంటుందేమో" అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణమేనని షర్మిల స్పష్టం చేశారు. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా అంతా ఉచితమే... ఆధార్ కార్డు చూపిస్తే చాలు... ఎంతదూరమైనా జీరో టికెట్ అని వివరించారు.
"ఇటువంటి మంచి పథకాన్ని, అతి తక్కువ ఖర్చుతో మహిళలకు మేలు జరిగే హామీని అమలు చేయడానికి కూటమి ప్రభుత్వానికి ఇంకా మనసు రావడంలేదు. నెలకు రూ.350 కోట్లు మహిళల కోసం ఆర్టీసీకి ఇవ్వడానికి ప్రభుత్వానికి ధైర్యం చాలడంలేదు. మహిళలకు భద్రత కల్పించే విషయంలో కూడా లాభనష్టాలు చూడాలా? తక్షణం మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలని, రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండాలని మహిళల తరపున కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# డీలిమిటేషన్ పై రాజుకుంటున్న నిప్పు

**(మొదటి పేజి తరువాయి)**
ససేమిరా అంటున్నారు. తమిళనాడులో కొత్త జంటలు వీలైనంత త్వరగా పిల్లలు కనాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా తమిళనాడు జనాభా పెరిగితే, డీలిమిటేషన్ లో లబ్ధి కలుగుతుందన్నది స్టాలిన్ ఆలోచన. ఈ క్రమంలో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డీలిమిటేషన్ అంశంపై ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సీఎం స్టాలిన్ లేఖ రాశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్ విభజనకు వ్యతిరేకంగా తమతో కలిసి పోరాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. మార్చి 22న చెన్నైలో జరిగే సంయుక్త కార్యాచరణ సమావేశానికి ఆయా రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించారు. ఈ జాయింట్ యాక్షన్ సమావేశానికి రావాలంటూ ఏడు రాష్ట్రాల విపక్ష నేతలకు కూడా స్టాలిన్ ఆహ్వానం పలికారు. స్టాలిన్ నుంచి ఆహ్వానం అందుకున్న పార్టీల్లో వైసీపీ, బీఆర్ఎస్ కూడా ఉన్నాయి. కేవలం రాజకీయ సంస్థలుగా కాకుండా... ప్రజల భవిష్యత్ రక్షకులుగా ఐక్యంగా నిలబడదామని పిలుపునిచ్చారు. డీలిమిటేషన్ అనేది సమాఖ్య వాదంపై కేంద్రం చేస్తున్న దాడి అని స్టాలిన్ స్పష్టం చేశారు. గతంలో ఎంతో కష్టపడి జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలకు పార్లమెంటులో హక్కులు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని స్పష్టం చేశారు.

# జనసేన తరఫున నాగబాబు నామినేషన్

### వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్

అమరావతి, మార్చి 07, ఆంధ్ర ప్రగతి :- ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా జనసేన ప్రధాన కార్యదర్శి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బలపరిచారు. రిటర్నింగ్ అధికారిణి వనితా రాణికి నాగబాబు తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ సహా ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ జనసేన పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ స్వయంగా ఈ బాధ్యతను తీసుకొన్నారు. ఎమ్మెల్యేలు మండలి బుద్ధ ప్రసాద్, ఆరణి శ్రీనివాసులు, లోకం నాగ మాధవి, పంచకర్ల రమేష్ బాబు, పత్సమట్ల ధర్మరాజు, సుందరపు విజయ్ కుమార్, అరవ శ్రీధర్, పంతం నానాజీ, బత్తుల బలరామకృష్ణలు సంతకాలు చేశారు. ఎమ్మెల్యేలతో పాటు మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా సంతకం చేశారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నామినేషన్‌లకు మార్చి 10 చివరి గడువు. ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి.. మిగిలిన ఏ రోజైనా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ శాసనసభ భవనంలో నామినేషన్‌లను స్వీకరిస్తారు. మార్చి 11న ఉదయం 11 గంటలకు నామినేషన్‌ల పరిశీలన, మార్చి 13న మధ్యాహ్నం 3 గంటల్లోపు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

# గుజరాత్‌లో నేడు అంతర్జాతీయ మహిళాదినోత్సవం

**(మొదటి పేజి తరువాయి)**
ఆ రాష్ట్ర మంత్రి హర్ష్ సంఘవి తెలిపారు. హెలిప్యాడ్ నుంచి వేదిక వరకూ ప్రధాని మోదీ భద్రతా ఏర్పాట్లను మహిళా పోలీసులు మాత్రమే నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రధాని పాల్గొనే కార్యక్రమానికి కేవలం మహిళా పోలీసులే పహరా కాయడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి భద్రత కల్పించేవారిలో ఐపీఎస్ అధికారుల నుంచి కానిస్టేబుళ్ల వరకూ 2,300 మందికి పైగా మహిళా పోలీసులు ఉంటారని మంత్రి తెలిపారు. అందులో 2,100 మందికిపైగా కానిస్టేబుళ్లు, 187 మంది ఎస్సైలు, 61 మంది పోలీస్ ఇన్‌స్పెక్టర్లు, 16 మంది డీఎస్పీలు, ఐదుగురు ఎస్పీలు, ఒక ఐజీ, ఒక అదనపు డీజీపీ ఉంటారని మంత్రి వివరించారు. సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణి, హోంశాఖ కార్యదర్శి అయిన నిపుణా తోరావణే భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇదో అరుదైన రికార్డు కానుందని కూడా పేర్కొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్: సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై స్పందించారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ ప్రాతినిధ్యం అంతంతమాత్రమేనని, ఇటీవలి ఎన్నికల్లో బీజేపీకి దక్షిణాదిన వచ్చింది 29 ఎంపీ స్థానాలేనని అన్నారు. దక్షిణాదిన ఒక్క రాష్ట్రంలోనూ బీజేపీకి అధికారం లేదని, ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని తెలిపారు. అందుకే బీజేపీ ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని... అందుకు డీలిమిటేషన్ అంశాన్ని వాడుకుంటోందని వివరించారు. డీలిమిటేషన్ అమలు జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి చేకూరుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ఆదేశాలతోనే దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేశాయని అన్నారు. కేంద్రం మరో 30 ఏళ్ల పాటు డీలిమిటేషన్ ను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణ భారతదేశంలో జనాభా ఏ రీతిలో పెరుగుతుందో చూడాలన్నారు. జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

### జనసేనలో పిఠాపురం వైసిపి

# మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**(మొదటి పేజి తరువాయి)**
పెండెం దొరబాబు చేరికకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. శుక్రవారం అధికారికంగా జనసేన తీర్థం పుచ్చుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు..పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు.. మరికొందరు నేతలు.. కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు మంత్రి నాదెండ్ల మనోహర్.. కాగా, గత ఏడాది ఆగస్టులో వైసీపీకి రాజీనామా చేశారు పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.. రెండు మూడు నెలలుగా పరిస్థితులు మారాయని.. అందుకే వైసీపీకి రాజీనామా చేశానని ఆయన స్పష్టం చేశారు.. నియోజకవర్గ అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు. ఇక, తనకు వెన్నుపోటు రాజకీయాలు తెలియదని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం పిఠాపురంలోనే ఉంటానని పేర్కొన్నారు.. అనుచరులు, కార్యకర్తలతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు.. ఆ తర్వాత పవన్ కల్యాణ్‌కు కలిసి జనసేనలో చేరికకు లైన్ క్లియర్ చేసుకున్న ఆయన.. తన అనుచరులతో కలిసి ఈ రోజు జనసేన గూటికి చేరారు.. ఇక, 2019 ఎన్నికల్లో పిఠాపురం నుంచి బరిలోకి దిగి విజయం సాధించారు దొరబాబు.. అయితే 2024లో జరిగిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి జనసేనాని పవన్ కల్యాణ్ బరిలోకి దిగడంతో.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న దొరబాబుకు వైఎస్ జగన్ టికెట్ నిరాకరించారు. పవన్‌పై పోటీగా వంగా గీతను బరిలోకి దింపారు.. కానీ, ఈ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ గ్రాండ్ విక్టరీ కొట్టిన విషయం విదితమే. తాజా పరిణామాలతో పిఠాపురంలో ఎలాంటి రాజకీయ వాతావరణం ఉంటుందో వేచిచూడాలి.

## ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ ప్రతిపాదనలకు

# కేబినెట్ ఆమోదం...

అమరావతి, మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-
డీపీవోల కేడర్ క్రమబద్ధీకరణ ప్రతిపాదనకు ఎపి కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదనలకు సైతం ఆమోదం తెలిపింది. డీపీవోలు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పులపై కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్‌లో మార్పులకు ఆమోదం ఇచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం, అజెండాలోని 14 అంశాలకు ఆమోదముద్ర వేసింది. ముఖ్యంగా పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో డీపీవోలకు నేరుగా రిపోర్టు చేసేలా కేడర్‌లో మార్పు చేర్పుల నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.. కేడర్ రేషనలైజేషన్ పై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ.. పౌరసేవలు నేరుగా ప్రజలకు అందేలా చూసేలా కేడర్ లో మార్పు చేర్పులకు నిర్ణయం తీసుకున్నారు.. ఇక, ఏపీ ప్రైవేటు యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు 2025పై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది..మరోవైపు, కుప్పం నియోజకవర్గంలో రూ.5 కోట్లతో డిజిటల్ హెల్త్ నెర్వ్ సెంటర్ ఏర్పాటుపై వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.. సెంట్రల్ పూల్ లో 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల కోసం కేబినెట్ కు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనలు సమర్పించగా.. వాటికి ఆమోదముద్ర వేసింది.. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో ఎంఎస్‌ఎంఈ పార్క్ నిర్మాణం కోసం ఉచితంగా 27 ఎకరాల భూమి కేటాయించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. మరోవైపు, రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి ఉచితంగా 10 ఎకరాల భూమి కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. గీతకులాలకు కేటాయించిన 335 మద్యం దుకాణాల్లో నాలుగు దుకాణాల్ని సొండి కులాల వారికి కేటాయిస్తూ చేసిన సవరణను ఆమోదించింది కేబినెట్ . 2024-29 ఏపీ టూరిజం ల్యాండ్ అలాట్మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ప్రైవేటు వర్సిటీల చట్టసవరణ బిల్లుపై ఉన్నత విద్యాశాఖ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. 372 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు వైద్యారోగ్యశాఖ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. రాజమహేంద్రవరంలో వ్యవసాయ కళాశాల ఉచిత భూ కేటాయింపు ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. రాజమహేంద్రవరం పాత రైల్వే హ్యావలాక్ బ్రిడ్జి అభివృద్ధికి 116 ఎకరాల కేటాయింపునకు ఆమోదం ఇచ్చారు. మద్యం దుకాణాల్లో సొండి కులాలకు 4 షాపులు కేటాయింపునకు ఆమోదం దక్కింది. 2024-29 టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చారు.

### వైఎస్ వివేకా వాచ్‌మెన్ హత్యపై కేబినేట్‌లో సుదీర్ఘ చర్చ

వాచ్‌మెన్ రంగన్న మృతి ముమ్మాటికీ అనుమానాస్పదమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వివేకా హత్య కేసులో సాక్షులు వరుసగా మృతి చెందడంపై ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. మిగిలిన వారికి రక్షణ కల్పించాలని సిఎం డిజిపిని ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రత్యక్ష సాక్షి వాచ్‌మెన్ రంగన్న మృతిపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివేకా హత్యకేసు సాక్షులు ఒక్కొక్కరుగా చనిపోతున్న అంశంపై దాదాపు గంటపాటు చర్చ జరిగింది. రంగన్నను పోలీసులే చంపారంటూ తొలుత వార్తలు రావడంపై మంత్రివర్గంలో అనుమానాలు వ్యక్తమయ్యాయి. 'ఏ దురుద్దేశం లేకపోతే రంగన్న మృతిని పోలీసులకు ఎందుకు ఆపాదిస్తారు. రంగన్న మృతిని ప్రభుత్వానికి ఆపాదించాలనే కుట్ర ఉందని కొందరు మంత్రులు వ్యాఖ్యానించినట్టు సమాచారం. వివేకా కేసులో మరో సాక్షి దస్తగిరికి వచ్చిన బెదిరింపులపైనా చర్చ జరిగింది. వాచ్‌మెన్ మృతి వెనుక ఉన్న అనుమానాలను డీజీపీ.. మంత్రులకు వివరించారు. అనుమానాస్పద మృతేనని పోలీసుల విచారణలోనూ నిర్ధరణ అయిందన్నారు. ఈ సందర్భంగా సీఎం స్పందిస్తూ.. జగన్ కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని పదేపదే చెబుతూ వస్తున్నానని గుర్తు చేశారు. పరిటాల రవి హత్యకేసులోనూ సాక్షులు ఇలానే చనిపోతూ వచ్చారని పేర్కొన్నారు. అనుమానాలతో కేసును ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు. కేసు సీబీఐ పరిధిలో ఉన్నా.. సాక్షులను రక్షించాల్సిన బాధ్యతపై మనపై ఉందని సీఎం అన్నారు. సాక్షుల అనుమానాస్పద మృతి దురదృష్టకరమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వివేకా హత్య జరిగిన రోజు జగన్, భారతిలను హైదరాబాద్ నుంచి
పులివెందులకు తీసుకొచ్చిన డ్రైవర్ కూడా చనిపోయిన అంశం ప్రస్తావనకు వచ్చింది. సుదూర ప్రయాణంలో జగన్, భారతీ వివేకా హత్యపై మాటల సంభాషణను డ్రైవర్ విన్నందునే తర్వాత అనుమానాస్పద మృతి చెందారని చర్చ జరిగింది.

# విపక్ష హోదా వైకాపా హక్కు

### అది కావాలంటే జనసేన కూటమి నుంచి వైదొగాలి - బాబు సంపద సృష్టి గాలి మాటలు
### మీడియా పాయింట్ వద్ద బొత్స ఘాటు విమర్శలు

అమరావతి, మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-
ఏపీ శాసనమండలి వేదికగా వాస్తవాలను వివరిస్తుంటే టీడీపీ వాళ్లు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి అని ప్రశ్నించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అస్సలు అవగాహన లేదు. ప్రతిపక్ష హోదా మా హక్కు. సంఖ్యాపరంగా తమకే సీట్లు ఎక్కువ వచ్చాయని పవన్ అంటున్నారు. మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పుడు.. పవన్ కూటమి నుంచి బయటికి రావాలి.. అని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ బొత్స మాట్లాడుతూ.. బడ్జెట్ ప్రసంగంపై నేను మాట్లాడాను. మేము ప్రజల తరఫున మాట్లాడుతున్నాం. ప్రజల కోసం ప్రశ్నించాల్సిన బాధ్యత మాపై ఉంది కాబట్టే నిలదీస్తున్నాం. రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500 ఇస్తామన్నారు. బ్జడెల్‌లో ఆ ప్రస్తావనే లేదు. ఉచిత బస్సు పథకానికి సంబంధించి కూడా బ్జడెట్‌లో ప్రస్తావన లేదు. ఎన్నికల ముందు చంద్రబాబు సంపద సృష్టిస్తామన్నారు కదా?. మరి ఇప్పుడు ఏమైంది మీ సంపద సృష్టి?. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం అని అన్నారు. రూ.322 కోట్ల బ్జడెట్ లోటు, విధ్వంసం అనే పదంపైన నేను అసెంబ్లీలో మాట్లాడాను. విద్యుత్ చార్జీలు పెంచమని, ట్రూ ఆఫ్ చార్జీలు వేయమని చెప్పారని తప్పులు మాట్లాడితే





మాట్లాడానని చెప్పం. రూ.2400 కోట్లు ఉపాధి హామీ పథకం నిధుల బకాయిలు గురించి చెప్పం. వాస్తవాలు తట్టుకోలేక పోతున్నారు. సూపర్ సిక్స్ అమలు చేస్తామని అధికారంలోకి వచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న పథకాల కంటే ఎక్కువ ఇవ్వలేమని మా నాయకుడు వైఎస్ జగన్ ముందే చెప్పారు. ప్రస్తుతానికి సూపర్ సిక్స్‌లో ఒక్కటి అమలు చేస్తున్నారు. తల్లికి వందనంకి 9400 పెట్టి.. డిమాండ్‌లో 8200 కోట్లు చూపించారు.. మరి మిగిలింది ఎక్కడ నుండి తెస్తారు. రైతు భరోసాకి 20వేల రూపాయలు కేంద్రం ప్రభుత్వంతో సంబంధం లేకుండా ఇస్తామని చెప్పారు.. అలా చూసినా 6300 కోట్లు కేటాయించారు.. కావాల్సింది 7500 కోట్లు. 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు.. అడిగితే ఉద్యోగాలు వస్తున్నాయని చెప్పారు. నిరుద్యోగ భృతి ఊసే బ్జడెట్ లేదు.. ఆడబిడ్డ నిధి లేదు. 50 ఏళ్లకు పెన్షన్ లేదు. బుల్డోజర్ ప్రభుత్వం.. మాట్లాడితే లాక్కొని వెళ్ళిపోతున్నారు. మహిళలకు ఉచిత బస్సు పెడితే ప్రభుత్వానికి 30 శాతం మాత్రమే భారం.. అది కూడా పెట్టలేకపోయారని బొత్స అన్నారు. చిత్తశుద్ధి, కమిట్మెంట్, చేద్దామనే ఉద్దేశ్యం కూడా లేదు. 93వేల కోట్లు 10 నెలల కాలంలో అప్పులు చేశారు.. మార్క్‌ఫెడ్ నుండి 13వేల కోట్లు అప్పులు చేశారు. సత్యదూరమైన మాటలు, కించపరిచే మాటలు, ఏం మాట్లాడకపోయిన మధ్యలో ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. 25వేల కోట్లు బకాయిలు, ఐఆర్, పీఆర్సీ ఇస్తామని చెప్పారు.. ఒక్కటీ అమలు చేయలేదు. జీతాలు కూడా ఒకటో తేదీన పడడం లేదు. సంపద సృష్టి చేస్తామని ఎక్కడ చేస్తున్నారని అన్నారు. చెత్తపన్ను రద్దు చేశారు.. కానీ చెత్త ఎత్తడం లేదు. 80 వేల టన్నులు చెత్త పేరుకుపోయింది. రైతుల సమస్యలపై మాట్లాడితే భరించే పరిస్థితి లేదు. కూటమి సభ్యుల మాదిరిగా అనుకూలంగా మాట్లాడాలి.. భజన చేయాలి అనుకొంటున్నారు. సభలో జరిగిన తీరును ఖండిస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు తెలియజేయడానికి మేము ఉండాలి. కోటి 15లక్షల లబ్దిదారులు ఉంటే 85 లక్షల మందికి కేటాయించారు. వాళ్ళు చెప్పిన అప్పులు అన్ని కూడా కూటమి ప్రభుత్వం లో చేసిందే. మా ప్రభుత్వ హయంలో 59వేల కోట్లు అత్యధికంగా చేసింది. పది నెలల కాలంలో లక్ష కోట్లు అప్పులు చేశారు. మేము విధ్వంసం చేస్తే అప్పు ఎలా పుట్టింది?. ప్రజల తరఫున మేము ప్రశ్నిస్తూనే ఉంటాం.. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన హామీలపైనే మేము ప్రశ్నిస్తున్నాం అని తెలిపారు.


# నందికొట్కూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లీలలు..!


- ☛ఆలస్యంగా వెలుగుచూసిన సంఘటన.
- ☛సమావేశం జరిగింది..
- ☛మినిట్స్ పుస్తకంలో వివరాలు లేకుండా సంతకాలు.
- ☛ఎమ్మెల్యే,కమిటీ సభ్యుల సంతకాలు.
- ☛9 నెలలు గడిచినా మినిట్స్ పుస్తకంలో వివరాలు లేకుండా సంతకాలు.
- ☛నిర్లక్ష్యానికి కారకులు ఎవరు.
- ☛కారకులపై చర్యలు తీసుకుంటారో లేదో.





HOSPITAL DEVELOPMENT SOCIETY
MINUTES REGISTER
Community Health Center
Nandikotkur. Nandyal(Dt).







**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 07:**
ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. అధికారులము మేము ఏమిచేసినా మాపై చర్యలు ఉండవనే దోరణిలో అధికారులు ఉన్నారు.ఈ నేపథ్యంలోనే నందికొట్కూరు కమునిటి హెల్త్ సెంటర్ లీలలు ఆలస్యంగా బయటపడ్డాయి.కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహించిన సమావేశంలో చర్చిన అంశాలు మినిట్స్ పుస్తకంలో రాసిన తర్వాత అందరూ సంతకాలు పెడతారు.అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనపడుతుంది.మినిట్స్ పుస్తకంలో వివరాలు లేకపోయినా సాక్షాత్తు నందికొట్కూరు ఎమ్మెల్యే,కమిటీ మెంబర్లు సంతకాలు ఉండడం విశేషం.హడావిడిలో ఎమ్మెల్యే సంతకం పెట్టినా ఆ తర్వాత మినిట్ పుస్తకంలో అంశాలు పొందుపరచకుండా 9 నెలలు అధికారులు నిర్లక్షం వహించారని తెలుస్తోంది.తప్పు సరిదిద్దకుండా నిర్లక్షం వహించడానికి కారకులు ఎవరు,కారకులపై చర్యలు ఉంటాయో లేవో.వివరాల్లోకి వెళితే నందికొట్కూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రభుత్వ నిభందనలు మేరకు మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్తారని సమాచారం.ఈ నేపథ్యంలోనే గత ఏడాది 12..8..2024 న కమిటీ సమావేశం ఉదయం 11 గంటలకు జరిగింది.సమావేశానికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య హాజరయ్యారో లేదో తెలియదు.సమావేశం అయిపోయిన తర్వాత హడావిడిలో సంతకం చేసారో తెలియదు.9 నెలలు క్రితం జరిగినా సమావేశంలో జరిగిన అంశాలు తప్పనిసరిగా మినిట్స్ పుస్తకంలో నమోదు చేసిన తర్వాతనే అందరితో సంతకాలు చేయించుకోవాల్సి ఉంది.మినిట్స్ పుస్తకంలో సమావేశంలో జరిగిన అంశాలు పొందూపరచకుండా సంతకాలు చేయించడం హాట్ టాపిక్ గా మారింది.మినిట్స్ పుస్తకంలో సమావేశంలో జరిగిన అంశాలు పొందుపరచకుందా సంతకాలు చేయించుకోవచ్చో లేదో అధికారులకే తెలియాలి.జరిగిన పెద్ద తప్పుకు బాద్యులు ఎవరో..ఎవరిపై చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

# రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి..!

## వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి కర్నూలు మార్చి 07:
వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియాతో కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ..చంద్రబాబు ప్రవేశపెట్టిన బడ్జెట్ బండారాన్ని జగన్ మోహన్ రెడ్డి సాక్ష్యాల సహా బయటపెట్టారు. తాను లేవనెత్తిన ప్రతి అంశానికి పక్కా ఆధారాలు చూపించారు. సమకాలీన రాజకీయాల్లో ప్రజలకు సత్యం చెప్పడానికి, నిజాలు చెప్పడానికి ఇంత కసరత్తు చేసే రాజకీయ నాయకుడు లేడు.రాజకీయ నాయకుడు అంటే ఏదైనా మాట్లాడవచ్చని, తాను మాట్లాడే అంశానికి ఎలాంటి ప్రాతిపదిక లేకపోయినా సరే బుల్డోజ్ చేసి మరీ తాను చెప్పాలనుకున్నదే చెప్పొచ్చని, దేనికీ సాక్ష్యాలు, ఆధారాలు అవసరం లేదని, నాలుగు డైలాగులు, నాలుగు పంచులు వేసేసి, నాలుగు నిందలు వేసేస్తే చాలని అనుకునే రోజుల్లో రాజకీయాలు చేసే వ్యక్తి ఎలా ఉండాలో జగన్ మరోమారు నిన్నటి ప్రెస్మీట్ ద్వారా చెప్పారు. ఒక ముఖ్యమంత్రిగా తాను ప్రజలకు ఏంచేశానో చెప్పాడు, ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏంటి? వాటి విషయంలో ప్రజలను ఎలా మోసం చేస్తాడున్నాడో సవివరంగా చెప్పారు.

జగన్ వేసిన ప్రశ్నలకు, బడ్జెట్లో డొల్లతనాన్ని, ప్రజలను మోసంచేసే విధానాలను ఎండగడుతూ ఆయన ప్రస్తావించిన అంశాలకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకూ కూడా ఎవ్వరూ నిర్మాణాత్మకంగా స్పందించడంలేదు. ఇప్పుడేకాదు, జగన్ సూటిగా, నిక్కచ్చిగా ఏరోజు ప్రశ్నించినా వారు పరారు అవుతారు లేదా నిందలు, దూషణలతో విషయాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నంచేస్తారు. ఇప్పుడు కూడా అదే చేస్తున్నారు.రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టినా సూపర్-6, ఆ సూపర్-7 సంగతేంటి? మేని ఫెస్టోలో పెట్టిన 143 హామీల సంగతేంటని అడిగితే సమాధానం లేదు.

ఆడ బిడ్డ నిధి కింద నెలకు రూ.1500 చొప్పున, ఏడాదికి రూ.18వేలు ఇస్తానన్నారు. గత ఏడాది ఇవ్వలేదు. ఈ ఏడాదీ బడ్జెట్లో కేటాయింపులు లేవు. అంటే ఇవ్వడం లేదనే అర్థం. ప్రతి ఒక్కరికీ ఈ రెండేళ్లలోనే రూ.36వేలు బాకీ పడ్డ మాట వాస్తవం కాదా? ఇది మోసం కాదా?

నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు. ఏడాదికి రూ.36వేలు ఇవ్వాలి. గత ఏడాదీ ఇవ్వలేదు. ఈ ఏడాది కూడా కేటాయింపులు లేవు. ఈ రెండేళ్లలోనే ప్రతి నిరుద్యోగికీ రూ.72వేలు బాకీ పడ్డమాట వాస్తవం కాదా? ఇది మోసం కాదా?తల్లి వందనం కింద ప్రతి పిల్లాడి, ఏడాదికి రూ.15వేలు అన్నారు. గత ఏడాది కేటాయించినట్టు ఆ బడ్జెట్లో చూపారు. ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ ఏడాది రూ.13,050 కోట్లు ఇవ్వాలి. కేటాయించింది రూ.8,278 కోట్లు. ఇందులో ఎంతిస్తారో తెలియదు. మరి ప్రతి విద్యార్థికీ ఎలా ఇస్తున్నట్టు? గతేడాది ప్రతి పిల్లాడికీ ఇవ్వాల్సిన రూ.15వేల బాకీ సంగతి ఏంటి? ఇది మోసం కాదా?

అన్నదాతా సుఖీభవ కింద ఏడాదికి 20వేలు అన్నారు. గతేడాది అరకొర కేటాయింపులు చేశారు. కాని ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ ఏడాది రూ.7,200 కోట్లకు గాను, బడ్జెట్లో రూ.6,300 కోట్లు పెట్టారు మరి రైతులందరికీ ఇస్తున్నట్టా? ఇది మోసం కాదా? గత ఏడాది ప్రతి రైతుకూ ఇవ్వాల్సిన రూ.20వేల సంగతి ఏంటి?

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ అన్నారు. గత ఏడాది ఒక్కొక్కరికి నెలకు రూ.4వేలు చొప్పున రూ.48 వేలు ఇవ్వాలి,ఇవ్వలేదు. ఈ ఏడాది బడ్జెట్లో దాని ఊసులేదు. రెండేళ్లలో రూ.96వేలు ఒక్కొక్కరికీ బాకీ పడ్డ మాట వాస్తవం కాదా.?

ఉచిత బస్సు కూడా అంతే. రూ.3వేలు కోట్లు కేటాయించాలి. బడ్జెట్లో పెట్టలేదు. ఇది మోసం కాదా.?

దీపం పథకం కూడా అంతే. ఏడాది మూడు సిలెండర్లు చొప్పున రూ.3,900 కోట్లు కేటాయించాలి. ఈఏడాది రూ.2,601 కోట్లు కేటాయించారు. తొలి ఏడాది ఇచ్చింది రూ.865 కోట్లే ఇది మోసం చేయడం కాదా.?

ఎన్నికల కోడ్ రాకముందు ఉన్న పెన్షన్లు 66 లక్షలు, ఈ మార్చిలో పంపిణీచేసిన పెన్షన్లు 62లక్షలు. దాదాపు 4లక్షల పెన్షన్లు కట్. ఈ 62లక్ష పెన్షన్లు ఇవ్వాలన్నా సరే ఏడాదికి రూ.32వేల కోట్లు కావాలి. కాని, ఈ బడ్జెట్లో పెట్టింది కేవలం రూ.27వేల కోట్లు. మరి ఇది మోసం కాదా? దీనికి మీ సమాధానం ఏముంది.?

మా ప్రభుత్వం బకాయిలు పెట్టింది, వాటిని తీరుస్తున్నామని, అదేదో ఇప్పుడే జరిగినట్టుగా చెప్తున్నారు కదా, మరి మీరు పెట్టి రూ.42,183 కోట్ల బకాయిలు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు ఇవ్వాల్సిన రూ.21వేల కోట్ల బకాయిలు కూడా వైయస్సార్సీపీ ప్రభుత్వం తీర్చింది కదా? అని అడిగితే సౌండ్ లేదు.?

అప్పులు 14 లక్షల కోట్లు అన్నారు, 12 లక్షల కోట్లు అన్నారు. గత సంవత్సరం రూ.10 లక్షల కోట్లు అని గవర్నర్ తో చెప్పించారు. కాని చంద్రబాబుగారు పెట్టిన గత ఏడాది బడ్జెట్ పత్రాల్లోనూ కాగ్ రిపోర్టుల్లోనూ వైయస్సార్సీపీ ప్రభుత్వం మారే నాటికి రాష్ట్రం అప్పులు రూ.6.46 లక్షల కోట్లే కదా? ముఖ్యమంత్రిగా ఉన్న సొంత తండ్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాల్లోనే ఈ లెక్కలు స్పష్టంగా ఉన్నా లోకేష్ నిన్న మళ్లీ రూ.10లక్షల కోట్లు అంటాడు, తాను ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాల్లో అదే లెక్క ఉన్నా సరే చంద్రబాబు కూడా మళ్లీ రూ.10లక్షల కోట్లు అంటాడు. తండ్రీ అంతే, కొడుకూ అంతే. ఇద్దరూ అబద్ధాల రాయుళ్లే.అసలు సూపర్ -6, సూపర్-7 అమలుకు మొత్తం రూ.79,867 కోట్లు కావాలి. అందులో ఆడబిడ్డ నిధికి రూ.32,400 కోట్లు, దీపం పథకానికి రూ.3,900 కోట్లు, తల్లికి వందనానికి రూ.13,050 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.10,717 కోట్లు, ఫ్రీ బస్సు రూ.3 వేల కోట్లు, 50 ఏళ్లకే పెన్షన్ కు రూ.9,600 కోట్లు.. మొత్తంగా దాదాపు రూ.80 వేల కోట్లు కావాలి. కానీ, ఈ పెద్దమనిషి నిరుడు బడ్జెట్లో రూ.7,282 కోట్లు మాత్రమే కేటాయించి, రూ.865 కోట్లు ఖర్చు చేశారు. ఇక ఈ ఏడాది రూ.17,179 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది మోసం కాదా? అంటే సమాధానం లేదు.




ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాల్లోని - బడ్జెట్ ఎట్ ఏ గ్లాన్స్ లో అప్పుల వివరాలను చూపించే పట్టిక చూపించే టేబుల్స్ ను, బడ్జెట్ ఎట్ ఎ గ్లాన్స్ లో ఎందుకు మయంచేశారు. ఎందుకు తీసేశారు అంటే కనీసం సమాధానంకూడా చెప్పరు.ఉద్యోగాల కల్పనలో కల్పిత నంబర్లను జోడించారనే విషయం తేటతెల్లం కాలేదా? గవర్నర్గారి చేత కూడా 4లక్షల ఉద్యోగాలు కల్పించామని అబద్దాలు చెప్పించిన మాట నిజం కాదా.?అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు కదా? మరి బడ్జెట్లో కేటాయింపులు ఎందుకు చేస్తున్నావు? ప్రజలకు నిజాలు ఎందుకు చెప్పడం లేదు? దీనికి సమాధానం ఏంటి.?రాష్ట్ర ఖజానాకు ఆదాయం రావడం లేదు. చంద్రబాబు జేబులోకి, ఆయన మనుషుల జేబులోకి రాష్ట్ర ఖజానాకు రావాల్సిన ఆదాయం వెళ్తుంది. ఇసుక, మద్యం నుంచి రావాల్సిన ఆదాయం చంద్రబాబు, ఆయన మనుషుల జేబుల్లోకి వెళ్తున్నాయి కదా అంటే ఆన్సర్ లేదు.చంద్రబాబు వల్ల ప్రభుత్వ ఆదాయాలు, ప్రజల ఆదాయాలు తగ్గుతున్నాయి అంటే అంటే దానికి మాట్లాడరు.ఇసుక, సిలికా, క్వార్ట్జ్, మైనింగ్, లిక్కర్ మాఫియాల వల్ల ప్రభుత్వ ఆదాయాలు ఎలా పడిపోతున్నాయో చాలా స్పష్టంగా చూపించారు. దీనికి ఎందుకు సమాధానం చెప్పడంలేదు.

ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో జీఎస్టీపీ 12.94 శాతానికి పెరుగుతుందని. మూలధన వ్యయం ఎస్కలేట్ చేసి 2023-24 కన్నా 3.18 శాతం అధికంగా పెంచి చూపిస్తున్నారని, స్టేట్స్ ఓన్ రెవెన్యూస్ ఎస్కలేట్ చేసి 2023-24కన్నా 9.5 శాతం ఎక్కువగా పెంచి చూపిస్తున్నారని అడిగితే దీనికి సమాధానం లేదు? పక్షపాతానికి, రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తానని ప్రమాణం చేసి ఇప్పుడు వైయస్సార్సీపీ వాళ్లకు ఏమీ ఇవ్వొద్దంటున్నావు. ఇది కరెక్టేనా అని చంద్రబాబు ని అడిగితే దానికీ సమాధానం లేదు.

వీటికి సమాధానం చెప్పడం రాక... రంకెలు వేస్తూ, బూతులు తిడుతూ, వక్రీకరణలు చేస్తూ.. నానా రకాలుగా మాట్లాడుతున్న మీ తీరు చూస్తే చాలా జాలిగా ఉంది.జగన్ ఈ అంశాలు అన్నీ మాట్లాడగానే వెంటనే లోకేష్ నాదెండ్ల మనోహర్ ఎడాపెడా మాట్లాడారు. వారు మాట్లాడారని మాకు ఎలాంటి బాధ లేదు. కాని జగన్ గారు సహేతుకంగా, ఆధారాలతో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దుర్భాషలాడ్డం కరెక్టు కాదంటున్నాం.వైయస్సార్ చనిపోయినప్పుడు ముఖ్యమంత్రి పదవికోసం జగన్ గారు సంతకాలు తీసుకున్నారని లోకేష్ చెప్తున్నాడు. అప్పుడు లోకేష్ రాజకీయాల్లో ఓనమాలు కూడా మొదలుపెట్టలేదు.

ఒకరి సంతకాలు తీసుకుని జగన్ గారు సీఎం పదవిలో కూర్చోలేదు. ఢిల్లీని ఎదిరించి, పార్టీ పెట్టి, ప్రజల మద్దతు, అంగీకారం తీసుకుని, వారికి సంక్షేమం అభివృద్ధి హామీలు ఇచ్చి, చివరకు ప్రజల సంతకంతో ఆయన సీఎం అయ్యాడు. ఆయనలా దొడ్డిదారిన రాలేదు.లోకేష్ కి, చంద్రబాబుగారికి ఓటమి అన్నది ఉందేమోకాని, జగన్ కి లేదు. చంద్రబాబు చంద్రగిరిలో ఓడిపోయి కుప్పం పారిపోయాడు, లోకేష్ ఎమ్మెల్సీ అయి, దొడ్డిదారిలో మంత్రి అయ్యారు. ఆ అడ్డదారులు జగన్ ఎంచుకోలేదు. నక్కకీ, నాకలోకానికి ఉన్నతేడా ఇదీ.ఆత్మలతో మాట్లాడతున్నారని లోకేష్ చెప్తున్నారు. ఒక బాధ్యతాయుతమైన మంత్రిగా ఉండి, ఒక ముఖ్యమంత్రి కొడుకు అయ్యుండి ఇలాంటి మాటలు మాట్లుడుతున్నారంటే సిగ్గుపడాలి.

మూడు ఆత్మల కథ ఏపీ ప్రజలు ఎప్పుడో విన్నారు. అందులో ఒక ఆత్మ ఎన్టీఆర్ అయితే, ఇంకో ఆత్మ హరి కృష్ణ, ఇంకో ఆత్మ లోకేష్ బాబాయ్ నారా రామూర్తినాయుడు.ఈ మూడు ఆత్మలు చంద్రబాబు తన రాజకీయ జీవితంలో చేసిన నేరాలు, ఘోరాలు గురించి తెగచెప్పారు.

నిన్న బియ్యం కమీషన్ల మంత్రి నాదెండ్ల మనోహర్ గారు ఏం మాట్లాడతాడో ఎవ్వరికీ అర్థం కాదు. మేదావి అనుకుంటాడు, బురదజల్లుడు మాటలు మాట్లాడతాడు.

జగన్ ఒక సారి ఎంపీ, మూడు సార్లు ఎమ్మెల్యే. రెండు సార్లు ప్రతిపక్ష నేత, 5ఏళ్లపాటు ముఖ్యమంత్రి. ఆయనపట్ల గౌరవం చూపనివారు మాత్రం, వారిపట్ల గౌరవం కోరుకోవడం ఎంతవరకు సమంజసం.

వైయస్సార్సీపీకి ప్రదాన ప్రతిపక్షంగా గుర్తింపు ప్రజలకోసం, ప్రజాసమస్యలకోసం. 1977 నాటి పార్లమెంటు చట్టం ప్రకారం ఇవ్వొచ్చు. అది జరిగి సభలో ప్రజల తరపున సంపూర్ణంగా వినిపిండానికి అవకాశం ఉంటుంది. దానికి జర్మనీ వెళ్లాలనడం సరైనదేనా.?అంటే పవన్ కళ్యాణ్ ఎవరినైనా అసందర్భంగా, అన్యాయంగా, బూతులు తిడుతూ మాట్లాడొచ్చా... మరెవ్వరూ ప్రజాస్వామ్య యుతంగా కూడా ప్రశ్నించకూడదా.?జగన్ ని తొక్కేస్తా అన్నాడు, తాటతీస్తా అన్నాడు. చివరకు మమ్మల్ని అందర్నీకూడా చెప్పులతో కొడతా అన్నాడు. గూండాలు అన్నాడు, రౌడీలు అన్నాడు. ఇవన్నీ అనొచ్చా..?పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే పదవి, అధికారం కావాలంటే రెండు మూడు పార్టీలతో కలిసి, ఒక 15 సంవత్సరాలు పాటు వెయిట్ చేస్తే కాని రాలేదు. మీరు గౌరవం ఇస్తే, ఎదుటివారుకూడా గౌరవం ఇస్తారు. అది గుర్తుపెట్టుకోండి.చంద్రబాబుగారికైనా, లోకేష్ కైనా, పవన్ కళ్యాణ్ గారి కైన... లేదా ఇంకా మీపార్టీల్లో ఎవరికైనా బుర్ర ఉంటే, సబ్జెక్టుమీద పట్టు ఉంటే జగన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి అని కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహిళల రక్షణ,ఆరోగ్య సంరక్షణ, సాధికారికతకు కృషి చెయ్యాలి.

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**


పి. మహమ్మద్ రఫీ,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 7:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8 న జరుపుకొంటారు. మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గౌరవించడం కోసం నిర్వహిస్తారు. ఈ రోజు లింగ సమానత్వం, మహిళలపై హింస, మహిళలకు సమాన హక్కులు మొదలైన ముఖ్యమైన సమస్యలపై అవగాహణ కల్పిస్తూ వారిని చైతన్యపరచడం కొరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుతున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.ప్రభుత్వాలు స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి చట్టాలు తీసుకొచ్చారు. సమాజం, దేశాభివృద్ధిలో ఒక్క పురుషులే కాదు మహిళలు కూడా తమ వంతు పాత్రను నిర్వహిస్తున్నారు. దేశం గర్వించదగ్గ గొప్ప గొప్ప పదవుల్లో కొనసాగుతున్నారు. ఎవరికీ తక్కువ కాదన్న రీతిలో తమ ప్రతిభను లోకానికి చాటుతున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.మహిళల రక్షణ, మహిళ ఆరోగ్య సంరక్షణ, మహిళా సాధికారికత వంటి మొదలగు అంశాల పైన ప్రభుత్వాలు నిరంతరం కృషిచెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# మహిళలు సర్వశక్తిమంతులు

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 07:
జన్మతః స్త్రీలు శక్తివంతులు, సమర్ధవంతులని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవా సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకర్లతో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహిళలు ఉన్నతమైన వ్యక్తిత్వంతో పాటు ఆత్మాభిమానం కలిగి ఉంటారన్నారు. మహిళలు సర్వశక్తివంతులని కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగంలో వున్నా, వ్యాపార, రాజకీయ ఇతర రంగాలలో స్థిరపడాలన్నా... ఆయా రంగాలలో ఉత్తమ విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. నిర్దేశించిన ఏ చిన్న పనైనా ప్రణాళిక బద్ధంగా నిర్వహించి 100 శాతం విజయం సాధించగలిగే సత్తా వారిలో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి స్త్రీ ఏదైనా రంగంలో పట్టు సాధించాలంటే సంబంధిత అంశంపై లోతైన విశ్లేషణ ఉండడంతో పాటు పదిమందికి స్ఫూర్తినిచ్చే విధంగా ప్రశ్నించే తత్వం కలిగి ఉండాలన్నారు. సమాజంలో స్థిరపడిన మహిళ పారిశ్రామికవేతలు వారు ఎదగడమే కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే రీతిలో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు. నేటి తరం పిల్లలకు కూడా మంచి భవిష్యత్తు ఇవ్వాల్సిన బాధ్యత కూడా స్త్రీలపైనే ఉందని కలెక్టర్ అన్నారు. పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడంతోపాటు ఉన్నత శిఖరాలను అధిరోహించి పదిమందికి స్ఫూర్తిదాయకంగా ఉండేలా విద్యార్థులను ఆడపిల్లలను పెంచగలిగే స్థితికి మహిళలు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మగ పిల్లవాడు, ఆడపిల్ల అనే తారతమ్యం లేకుండా సమాన స్థాయిలో పెంచి ఉత్తమ పౌరులుగా దేశ, రాష్ట్ర భవిష్యత్తులో చక్కటి భాగస్వామ్యం పంచేలా పెంచాలని కలెక్టర్ సూచించారు. కొన్ని సందర్భాలలో మహిళలు అణగద్రొక్కబడి సమస్యలను చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని అలాంటి వారికి కూడా సమాజం సహాయం అందించే స్థితిలో ఉండాలన్నారు. లింగ వ్యవస్థతపై చట్టాలు ఉన్నప్పటికీ నిరాశ్రయులైన అనాధ పిల్లలకి సమగ్ర శిశు సంరక్షణ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

# ప్రధానమంత్రి జన ఔషధ మందులను సద్వినియోగం చేసుకోండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 07:
ప్రధానమంత్రి జనరిక్ ఔషధ మందుల దుకాణాల ద్వారా తక్కువ ధరకే లభ్యమయ్యే నాణ్యమైన మందులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. కేంద్ర ప్రభుత్వ జన ఔషధ దివస్ సందర్భంగా శుక్రవారం నంద్యాల పట్టణంలోని రైతు నగర్ లోని జనరిక్ మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాల ద్వారా తక్కువ ధరకే బ్రాండెడ్ కంపెనీల మందులను అందుబాటులో ఉంచుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు అవసరమైన మంచి బ్రాండెడ్ కంపెనీల ద్వారా తయారుచేసిన మందులను జనరిక్ మందుల దుకాణాల్లో ఉంచడం జరుగుతుందన్నారు. సాధారణంగా బిపి, షుగర్ ఉన్నవాళ్లకి ఇతర షాపుల్లో నాలుగైదు వేల రూపాయలు అయ్యే మందులు జనరిక్ మందుల దుకాణంలో అతి తక్కువ ధరకే మందులు లభ్యమవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య విద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ కలెక్టర్ వెంట ఉన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు.

**-తహసీల్దార్ భారతి**




ఆంధ్ర ప్రగతి ప్యాపిలి, ఫిబ్రవరి 7 :
ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాల్లోనూ విశేషంగా రాణిస్తున్నారని తహసీల్దార్ భారతి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు ఉపాధ్యాయురాలు శ్రీదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్ భారతి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులతో పాటుగా నేటి మహిళలు అన్ని చోట్లా దూసుకొని పోతున్నారని పేర్కొన్నారు. ఒక తల్లిగా,అక్కగా,చెల్లిగా,భార్యగా అన్ని బాధ్యతలను మహిళలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా సహాధ్యక్షులు శాంతి ప్రియ మాట్లాడుతూ మహిళా దినోత్సవ విశిష్టతను తెలియజేస్తూ ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను,అత్యాచారాలను ఖండించారు. యుటిఎఫ్ నాయకులు అబ్దుల్ లతీఫ్,నరసింహారెడ్డి మాట్లాడుతూ "మహిళను గౌరవించే సంప్రదాయం మన ఇంటి నుండే ప్రారంభం కావాలని" పిలుపునిచ్చారు.అనంతరం తహసీల్దార్ భారతి ని యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో శాలువ మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి,భాగ్యలక్ష్మి దేవి,దీపిక,శ్రీకళ, శ్రీగౌరి,సువర్ణ,సుజాత,శాంతి ప్రియ,ఆస్మా లను శాలువ,పూల మాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూరప్ప,రమేష్,మోహన్ రావు,శంకర్,శేఖర్,మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఐటిసి పొగాకు కంపెనీ గోడౌన్ ను సందర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని.



ఆంధ్ర ప్రగతి ఓర్వకల్లు మార్చి 07:
ఓర్వకల్ లోని ఐటీసీ పొగాకు కంపెనీ గోడౌన్ సందర్శించి. రైతుల పడుతున్న కష్టాలను గిట్టుబాటు ధరను అడిగి తెలుసుకున్న అనంతరం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు అలాగే రైతులకు కనీస వసతులు కల్పించాలని అధికారులను కోరిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి మరియు జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ మరియు వెంగన్న మరియు మహేశ్వర్ రెడ్డి మరియు శంకర్ రెడ్డి మరియు చంద్రశేఖర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య గారి సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి**



ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 07:
మార్చి 7న గ్రంథాలయ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో శ్రీ గ్రంథాలయ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు.శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య తూర్పు గోదావరి జిల్లాలోని కొంకుదురు గ్రామంలో 1893 జూలై 24న జన్మించారు. ఈయన ఆయుర్వేదం, ప్రకృతివైద్యంలో సిద్ధ హస్తులు మరియు పత్రికా సంపాదకుడు. తెలుగువారైన అయ్యంకి వెంకటరమణయ్య కృషితో మనదేశంలో గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైంది.ఆయన దేశవ్యాప్తంగా పర్యటించి పలు రాష్ట్రాలలో గ్రంథాలయాలను స్థాపించారు. 1912లో నవంబరు 12న ఆనాటి మద్రాస్ ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ మీటింగ్ని రమణయ్య నిర్వహించారు. ఫలితంగా నవంబరు 14న జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారు.అయ్యంకి కృషితోనే ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ ఏర్పడింది. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తారు.ఈయన 19 వ ఏటనే శ్రీ బిపిన్ చంద్రపాల్ ని ఆదర్శంగా తీసుకుని ప్రజా సేవ వైపు అడుగులేసి 1910లో బందరులో ఆంధ్ర సాహిత్య పత్రికను స్థాపించి గురజాడ,
రాయప్రోలు , శ్రీశ్రీ రచనలను ప్రచురించి ప్రజలను చైతన్య పరిచారు. విజయవాడలో రామమోహన్ ధర్మ పుస్తక భాండాగారం తో అనుబంధం పెంచుకొని ఆ గ్రంథాలయానికి కార్యదర్శి అయ్యారు. 1934 -48 మధ్య కోస్తా, ఆంధ్రా ప్రాంతాలలో అనేక గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు .1972లో పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు.అలాగే గ్రంథాలయ పితామహా, సరస్వతీ రమారమణ, గ్రంథాలయ విశారద వంటి బిరుదులు అందుకున్నారు.వీరు 1979 మార్చి 7న దివంగతులైనారు. ఇలాంటి మహానుభావులను అనుసరించి వారి ఆశయాలను కొనసాగించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# శివరాం థియేటర్ వద్ద పోలీస్ బందోబస్తు.

**'-ఛావ' తెలుగు సినిమా ప్రదర్శన నేపథ్యంలో...**




ఆంధ్ర ప్రగతి బనగానపల్లె మార్చి 07:హిందీలో విడుదలై రికార్డులు సృష్టిస్తున్న "ఛావ" సినిమా అల్లు అరవింద్ సారథ్యంలోని గీతా ఆర్ట్స్ పంపిణీదారు తెలుగులో డబ్ చేసి విడుదల చేసిన నేపథ్యంలో సినిమాలో మొగల్ చక్రవర్తి ఔరంగజేబు చరిత్రను వక్రీకరించి చిత్రీకరించారని ఒక వర్గం ఈ సినిమా విడుదల నిలుపుదల చేయాలని లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో శుక్రవారం బనగానపల్లె శివరాం థియేటర్ లో ప్రదర్శిస్తున్న థియేటర్ వద్ద పోలీసులు ముందస్తు బందోబస్తును ఏర్పాటు చేశారు. బనగానపల్లె సిఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై దుగ్గిరెడ్డి పోలీసు సిబ్బంది ఉదయం శివరాం థియేటర్ వద్ద బందోబస్తు నిర్వహించారు.

# నాగార్జున యూనివర్సిటీ బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్



మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో బీఎడ్ పరీక్షల ప్రశ్నాపత్రం లీక్ అయింది. బీఎడ్ మొదటి సెమిస్టర్ కు సంబంధించి ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు ప్రొస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ పరీక్ష జరగాల్సి ఉండగా... పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ లీక్ అయింది. కాలేజీల యాజమాన్యాలే పేపర్ లీక్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, దీనిపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుబ్బారావును మీడియా వివరణ కోరగా... పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు సీడీ ద్వారా పేపర్ రిలీజ్ చేశారని, అది బయటికి ఎలా లీకైందో తెలియదని బదులిచ్చారు. కాగా, నిన్న జరిగిన పరీక్షలోనూ క్వశ్చన్ పేపర్ అరగంట ముందే బయటికి వచ్చినట్టు తెలుస్తోంది.

**పరీక్ష రద్దు చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షా పత్రం లీకేజి అంశాన్ని ప్రభుత్వం సీరియస్ గా పరిగణిస్తోంది. నేటి మధ్యాహ్నం 2 గంటలకు జరగాల్సిన ప్రొస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్?మెంట్ పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రం నిర్ణీత సమయానికి అరగంట ముందే లీక్ కావడం తీవ్ర కలకలం రేపింది. దీనిపై విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ కొన్ని గంటల వ్యవధిలోనే స్పందించారు. పేపర్ లీక్ పై విచారణ నిర్వహించాల్సిందిగా ఉన్నత విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పరీక్షను రద్దు చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు.
ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యాశాఖ అధికారులకు నిర్దేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 8 మార్చి 2025

# వడ్డెర్లకు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వాలి.

**-ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చెల్లా వెంకటేష్.**




ఆంధ్రప్రగతి నంద్యాల మార్చి 07: నంద్యాల వడ్డెర్లకు రాష్ట్రంలో నాలుగు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వాలని నంద్యాలలో మునిసిపాలిటీ ఆఫీస్ ఆవరణలో వడ్డెర్ల ముఖ్య నేతలతో కలిసి ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో ఉన్న తెలుగుదేశం పార్టీ బిజెపి పార్టీ మరియు జనసేన పార్టీలో ఉన్న నాయకులు రాష్ట్ర శాసనమండలిలో ఖాళీగా ఉన్న ఐదు ఎమ్మెల్సీ నియామకాలు జరగబోతున్నాయి అని అన్నారు. ఇప్పుడు అవకాశం ఇవ్వాలని గతంలో 2014 ఎలక్షన్ టైం లో తెలుగుదేశం ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ కేటాయిస్తామని వడ్డెర్లకు హామీ ఇవ్వడం జరిగిందని ఆది కార్యరూపం దాల్చలేదు ఇప్పుడు మళ్లీ గత ఎలక్షన్ల ముందు నారా లోకేష్ నిర్వహించిన యువగలం పాదయాత్రలో వండర్లకు శాసనమండలిలో మరియు శాసనసభలో అవకాశం కలిగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది అలాగే జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ కూడా మనకు రాజకీయ పదవులలో అవకాశం ఇస్తామని చెప్పారని ఇప్పుడు జరగబోయే ఐదు ఎమ్మెల్సీ స్థానాలలో ఒక స్థానం వడ్డెర కులస్తులకు కేటాయించే విధంగా మనము ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తామని పిలుపునిచ్చారు. ఆయా పార్టీలలో ఉన్న పార్టీ నాయకులకు కుల పెద్దలకు మనవి మనవి చేసుకుంటున్నానని అన్నారు అవసరం అయితే అందరూ కలిసి వెళ్లి ఎవరో ఒకరికి ఎమ్మెల్సీ కేటాయించేలా మన వాన్ని చట్టసభలో లో వినిపించే విధంగా ఒకరిని అయినా పంపిద్దాం అని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

**20 మందికి మహిళా దినోత్సవ పురస్కారాల ప్రదానం. -మహిళల అభివృద్ధి దేశ పురోగతికి కీలకం: డాక్టర్ రవి కృష్ణ.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 07: అంతర్జాతీయ మహిళా దిన వారోత్సవాలలో భాగంగా శుక్రవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించి 20 మంది మహిళలను లయన్స్ క్లబ్ పురస్కారాలతో సత్కరించి అభినందించారు. పురస్కార కార్యక్రమాన్ని డాక్టర్ గెలివి సహదేవుడు,శిరిగిరి రమేష్, శ్యామ్ సుధీర్ సౌజన్యంతో నిర్వహించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మహిళల అభివృద్ధి దేశ పురోగతికి కీలకమన్నారు. ఈరోజు మహిళలు రాణించని రంగం అంటూ ఏదీ లేదని, స్త్రీలు మగవారితో సమానంగా మాత్రమే కాకుండా అంతకుమించి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ నినాదమైన "వేగవంతమైన కార్యాచరణ" పిలుపుమేరకు మహిళా సాధికారిత, అభివృద్ధి కోసం రూపొందించే ప్రణాళికలు వేగవంతమైన కార్యాచరణ ద్వారా సత్వర ఫలితాలు సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ సహదేవుడు లతో పాటు రోటరీ స్కూల్ నిర్వాహకులు శ్యాం సుధీర్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్,శిరిగిరి రమేష్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు సోమేశ్వర నాగరాజు, సభ్యులు మేడా చంద్రశేఖర్ ,అధ్యాపకులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కార గ్రహీతలు: ఉపాధ్యాయునులు సర్వేశ్వరీ బాయ్, షేక్ నూరి, సునంద, అరుణ, సుమతి, హబీబా, నారాయణమ్మ ,జోష్ణ ,అశ్విత, మౌనిక ,మహేశ్వరి ,లీలా, తస్లీమ్,విజయలక్ష్మి ,యాస్మిన్, రామలక్ష్మి, పాఠశాల ఆయాలు ఈశ్వరి,పద్మ, మెహ్రూన్, విజయ లను శాలువ, పురస్కార జ్ఞాపిక లతో సత్కరించారు.

# టీడీఆర్ బాండ్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు

**విజిలెన్స్, సీఐడీలతో విచారణ చేయిస్తాం అసెంబ్లీలో సభ్యులకు మంత్రి నారాయణ సమాధానం**

అమరావతి,మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-

గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగాయని మంత్రి నారాయణ అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. ఈ బాండ్ల కొనుగోలులో జరిగిన అక్రమాలపై విజిలెన్స్, సీఐడీలతో విచారణ చేయిస్తామన్నారు. వాటి నుంచి నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో తణుకు, తిరుపతిలో టీడీఆర్ బాండ్ల కొనుగోలులో అక్రమాలు జరిగాయి. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉంటే.. రూ.754 కోట్లకు బాండ్లు ఇచ్చారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 టీడీఆర్ బాండ్లు జారీ చేశారు. ప్రస్తుతం 965 టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. మూడు నెలల్లోపు వీటి అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తాం' అని నారాయణ తెలిపారు. విశాఖలో టీడీఆర్ బాండ్ల అక్రమాలపై విజిలెన్స్, సీఐడీ విచారణ జరుగుతోందని.. నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో టీడీఆర్ బాండ్లపై సభ్యులు




అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వంలో టీడీఆర్ బాండ్లలో భారీగా అవకతవకలు జరిగాయని.. ఒక్క విశాఖలోనే కాదు తణుకు, తిరుపతిలో కూడా అక్రమాలు చేశారని చెప్పారు. తణుకులో రూ.63.24 కోట్ల విలువ ఉన్న చోట రూ.754 కోట్లకు బాండ్లు జారీ చేశారని తెలిపారు.రూరల్ ఏరియాలో భూమి తీసుకుని పట్టణంలో ఉన్న ఇంటి వాల్యూతో బాండ్లు ఇచ్చారన్నారు. తిరుపతిలో రూ.170.99 కోట్లకు 29 బాండ్లు జారీ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో అక్రమాలు జరగడంతో తాము వచ్చిన తర్వాత ఐదు నెలలు బాండ్లు జారీ నిలిపివేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 965 టీడీఆర్‌లు, విశాఖలో 266 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. మూడు నెలల్లోగా టీడీఆర్ బాండ్ల అక్రమాలపై పూర్తి స్పష్టత ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ కింద చేపట్టిన ప్రాజెక్టులపై అసెంబ్లీలో మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. 2007లో ఎంఐజీ ఇళ్లు అభివృద్ధి చేసేలా రాజీవ్ స్వగృహ ప్రాజెక్ట్ తీసుకొచ్చామన్నారు. అనంతపురం, కర్నూలులో ప్రాజెక్ట్ పూర్తి అయిందని... మిగిలిన చోట్ల పెండింగ్‌లో ఉందన్నారు. మొత్తం 571.69 ఎకరాల్లో ఈ ప్రాజెక్ట్ కొనసాగుతోందని తెలిపారు. ధరల విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పలు ప్రతిపాదనలు ఇచ్చిందన్నారు. అయితే పెండింగ్‌లో ఉన్న ఇళ్లను రద్దు చేయాలంటే న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్ట్ అమల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో చర్చించి ఎలా ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకుంటామని మంత్రి నారాయణ వెల్లడించారు.

# మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి కి తాళ్లూరు శివ స్వామి ఆశీర్వాదాలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 07: జీవితంలో ప్రతి వ్యక్తి శివయ్య ను నమ్ముకుంటే ఆ దేవ దేవుని కృపా కటాక్షాలు తో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తాళ్ళూరు శివ స్వామి పేర్కొన్నారు.విజయవాడ కనకదుర్గమ్మను మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి దర్శించుకున్నారు.అక్కడినుంచి తాల్లూరులోని శివస్వామి నీ కలిశారు.ఈ సందర్భంగా శివ స్వామి తులసిరెడ్డి సి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా శివ స్వామి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తితో శివయ్య ను పూజిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు.భక్తితో శివయ్య ను ఆరాధిస్తే ఆయన మన వెనుక ఉంది నడిపిస్తారని అన్నారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ కొన్నేళ్లుగా శివ స్వామి దర్శనం చేసుకోవాలన్న కోరిక ఈ రోజు తీరిందని అన్నారు.శివ స్వామి ఆశీర్వాదాలు అందరికీ లభించాలని అన్నారు.నంద్యాల నియోజక వర్గంలో సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధిష్ఠానం,నేతల దృష్టికి తీసుకొని రావడంతో కె.సిఐ.కెనాల్ కు నీళ్లు రావడం అంతా శివయ్య మహిమ అన్నారు.ప్రజలందరూ సుఖ శాంతులు,సకాలంలో వర్షాలు పడి రైతుల కళ్ళలో ఆనందం చూడాలని ఆ దేవ దేవుడు శివయ్య ఆశీస్సులు అందరికీ కలగాలని కోరుకున్నానని పేర్కొన్నారు.

# లింగవివక్ష లేని సమాజమే లక్ష్యం!



**లింగ వివక్షకు దూరంగా మహిళ**
**వారిని సమానంగా ముందుకు నడిపించాలి**

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-

1975వ సంవత్సరం నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి అధికారికంగా నిర్వహించటం ప్రారంభించింది. అంతేకాదు, ప్రతి ఏటా ఏదో ఒక ఇతివృత్తం అంటే థీమ్‌తో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా సమానత్వం 2025 థీమ్‌గా నిర్ణయించారు. అంటే లింగ వివక్ష లేకుండా ముందుకు సాగడం అన్నది ఈయేటి సంకల్పంగా ప్రకటించారు... స్త్రీలు సాధికారత పొందాలంటే వారి ఆకాంక్షలకు సమాజం ఆమోదం తెలపాల్సిందే. ఒక స్త్రీ అంటప్రెన్యూర్ కావాలనుకున్నా, పెద్ద పెద్ద సంస్థల్లో నాయకత్వ స్థానానికి ఎదగాలనుకున్నా, కాన్పు సమయంలో బ్రేక్ తీసుకుని నాలుగైదేళ్ల తర్వాత తిరిగి తన ఉద్యోగం చేయాలని అనుకున్నా, పెళ్లి తర్వాత పై చదువులకు వెళ్లాలను కున్నా, గృహిణిగా ఉంటూ ఇంటిపట్టునే ఏదైనా పనిచేసి సంపాదించాల నుకున్నా వారికి అడ్డుగా నిలవకపోవడమే చేయవలసింది. ఒక అధ్యయనం ప్రకారం స్త్రీలు తమ సంపాదనలో 90 శాతం కుటుంబం కోసం ఖర్చు పెడతారు. పురుషులు నలభై,యాభై శాతం ఖర్చు పెడతారు. స్త్రీలు సాధికారత పొందడం అంటే తాము ఏం చేసినా పడి ఉంటుందనే భావన నుంచి పురుషులను బయట పడేయడం అని అర్థం చేసుకోవాలి.అభివృద్ధి విధాన రూపకల్పనకు సంబంధించి నిర్ణయం తీసుకునే ప్రక్రియలో మహిళలను ఆర్థికంగా భాగస్వాములుగా ఎలా చేయవచ్చో థీమ్ హైలైట్ చేస్తుంది. భవిష్యత్ వైపు అడుగులు వేయాలంటే మహిళలను ముందుకు తీసుకుని వెళ్లడంతో పాటు, లింగవివక్ష లేకుండా చేయాలి. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా ....అన్న ఆర్యోక్తిని మననం చేసుకోవడం నిరంతరంగా సాగాలి. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు పూజలందు కొంటారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడరో అక్కడ ఎంత గొప్ప సత్కార్యాలైననూ ఫలించవు అని మన సంస్కృతి తెలుపుతుంది. ఎక్కడ స్త్రీలు గౌరవింపబడతారో, ఎక్కడ స్త్రీలను దేవతగా భావించి పూజి స్తారో, అక్కడ సర్వసంపదలూ ఉండడమే కాక రథ, గజ, తురగ పదాదులతో కూడిన లక్ష్మీ దేవి అచంచలయై నిలబడుతుంది. విప్లవాత్మక మార్పుల కోసం అడుగు వేయాలని తెలిపింది. మహిళల పురోగతిని నిరోధించే సాంస్కృతిక, చారిత్రక, సామాజిక-ఆర్థిక అవరోధాల అడ్డును తొలగించాలనేది ఈ థీమ్ ముఖ్య ఉద్దేశ్యం.స్త్రీలు సాధికారత, ఆర్థిక స్వావలంబన పొందాలంటే ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా దిగువ, మధ్యతరగతి స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యతను కలిగించాలి. వ్యక్తిగత ఖర్చులు, కుటుంబ బడ్జెట్, పొదుపు, ఆదాయం తెచ్చే పెట్టుబడి... వీటి గురించి అవగాహన ఉండాలి. 'మీ జీవితం మీ చేతుల్లో ఉండాలంటే' మీ దగ్గర ఎంత డబ్బు ఉండాలి... అందుకు ఏమి చేయాలో తెలుసుకోవాలి. సొంత ఆస్తి, స్వీయపేరు మీద పాలసీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్‌లు, షేర్లు, ఎమర్జన్సీ ఫండ్ కలిగి ఉండటం, డిజిటల్ పరిజ్ఞానం పొంది ఉండటం? అంటే ఆర్థిక లావాదేవీలు ఫోన్‌మీద, కంప్యూటర్ మీద చేయగలిగి వేగంగా పనులు నిర్వర్తించ గలగడం. కుటుంబ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అనుకుంటే కుటుంబంలో కీలకమైన వాటాదారైన స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే దేశ సమృద్ధి అంతగా పెరుగుతుంది. ఉమెన్స్ డే సందేశం అదే. స్త్రీలు సాధికారత ఎప్పుడు పొందుతారంటే ఆర్థికంగా వారు స్వేచ్ఛ పొందినప్పుడు. స్త్రీలకు సామాజికంగా, కుటుంబ పరంగా హక్కులు ఉంటాయి. అయితే ఆ హక్కులను దక్కించు కోవాలంటే వారికి ఆర్థిక ఆత్మవిశ్వాసం ఉండాలి.'ఎవరో ఒక అయ్య చేతిలో పెట్టడానికి' అనుకునే తల్లిదండ్రులు, భర్త సంపాదన వల్ల మాత్రమే ఆమె బతకాలనుకునే తల్లిదండ్రులు ఆమె చదువును నిర్లక్ష్యం చేయడం గ్రామీణ భారతంలో నేటికీ జరుగుతూనే ఉంది. ఆడపిల్లకు ఆస్తిపాస్తులు ఇచ్చినా చదువు వల్ల వచ్చే, ఆమెకై ఎంచుకునే ఉపాధి నుంచి వచ్చే సంపాదన కలిగించే ఆత్మవిశ్వాసం వేరు. స్త్రీలను 'అదుపులో ఉంచడం' అంటే వారిని ఆర్థిక వనరుల నుంచి దూరంగా పెట్టడమే. కుటుంబపరంగా, సామాజికంగా తన జీవితం ఏ విధంగా గడవాలని స్త్రీ ఆశిస్తుందో ఆ నిర్ణయాన్ని వెల్లడించే శక్తి ఆర్థిక స్వావలంబన వల్ల కలుగుతుంది.

# రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్ ఇంటిపై అర్ధరాత్రి రాళ్ల దాడి

**-కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రాయలసీమ ఉద్యమ యువ నాయకులు.**




**ఆంధ్ర ప్రగతి కర్నూలు మార్చి 07:** కర్నూలు పట్టణంలో రాయలసీమ ఉద్యమ యువ నాయకులు రాయలసీమ విద్యార్థి సమైక్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్ ఇంటిపై గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాళ్ల దాడి చేశారు. ఈ ఘటనపై కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై మన్మధ విజయ్ కి ఫిర్యాదు చేసి వినతిపత్రం ఇచ్చినట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ వరుసగా ఇది మూడోసారి రాళ్లదాడి జరిగిందని గతంలో కూడా రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసం చేసినట్టు తెలియజేశారు. మరల దాడి చేయడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని అన్నారు. ఎవరైతే కక్షపూరితంగా రాళ్ల దాడి చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలియజేశారు. కర్నూలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన వారిలో రాయలసీమ ఉద్యమ యువ నాయకులు ఆర్విపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్,ఆర్ వై పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వివి నాయుడు,రాయలసీమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న ,బంజారా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాం నాయక్ మరియు చంద్ర నాయక్ ఉన్నారని అన్నారు.

## వాద్వానీ ఫౌండేషన్ తో ఏపీ ప్రభుత్వ అవగాహన ఒప్పందం

అమరావతి,మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-

పరిపాలనలో ఎమర్జింగ్ టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో వేగం సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వాద్వానీ ఫౌండేషన్ నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. రాష్ట్రంలో కృత్రిమ మేధ ఆధారిత సర్వీస్ డెలివరీ ట్రాన్స్ ఫార్మేషన్, పాలసీ మేకింగ్, కెపాసిటీ బిల్డింగ్ ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), జనరేటివ్ ఏఐ, డ్రోన్లు, ఇతర అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలు వివిధ ప్రభుత్వ విధుల్లో సమర్థవంతంగా వినియోగానికి ఈ ఒప్పందం దోహదపడుతుంది.

# మద్యనిషేధంపై మాట్లాడే హక్కు మీకెక్కడిది

**కల్తీ మద్యంతో ప్రాణాలు తీసిన చరిత్ర మీది**

**మండలిలో ఎదురుదాడికి దిగిన మంత్రి కొల్లు రవీంద్ర**

అమరావతి,మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-



మద్య నిషేధంపై మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదు అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గతంలో నాసిరకం మద్యంతో చాలా మంది అనారోగ్యానికి గురయ్యారని, జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 42 మంది మరణించారన్నారు. బెల్టు దుకాణాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, నాసిరకమైన 29 మద్యం బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాం అని తెలిపారు. తాగేవాళ్లను ఒక్కసారిగా మార్చలేమని, ఇది క్రమేపీ జరగాల్సిన పక్రియ అని మంత్రి పేర్కొన్నారు. శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి కొల్లు రవీంద్ర సమాధానం ఇచ్చారు.'గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ తాగి చాలామంది చనిపోయారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 42 మంది మరణించారు. గతంలో మద్య నిషేధంపై మీ నాయకుడితో మాట్లాడారా?. మద్యంపై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు. మద్యపాన నిషేదం చేస్తామని చెప్పి చేశారా?. దశల వారీగా మారుస్తామన్నారు? మార్చారా?. మద్యం షాపులు తాకట్టు పెట్టి అప్పులు కూడా తెచ్చారు. బెల్టు దుకాణాలపై మా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. నాసిరకమైన 29 మద్యం బ్రాండ్ల అమ్మకాలను నిలిపివేశాం. తాగేవాళ్లను ఒక్కసారిగా మార్చలేము.. ఇది క్రమేపీ జరగాల్సిన పక్రియ' అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.త ప్రభుత్వంలో 66,967 బెల్టు షాపులు ఉండేవని ఆయన చెప్పారు. మద్య నిషేధంపై మాట్లాడే హక్కు వైకాపా నేతలకు లేదన్నారు. గతంలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన మద్యం దోపిడీపై దర్యాప్తు జరుగుతోంది' అని కొల్లు రవీంద్ర చెప్పారు.

# ఎమ్మెల్సీ సీటు కోసం కాంగ్రెస్‌లో ఆశలు

**5 ఎమ్మెల్సీ స్థానాలకు 20వ తేదీన పోలింగ్**

**కాంగ్రెస్‌కు నాలుగు ఎమ్మెల్సీలు దక్కే అవకాశం**

**సామా రామ్మోహన్ రెడ్డికి ఇచ్చే అవకాశం**

హైదరాబాద్, మార్చి 07, ఆంధ్ర ప్రగతి :-

ప్రస్తుతం రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. మార్చి 29వ తేదీ నాటికి శాసన మండలిలో ఐదు స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఈ స్థానాలు భర్తీ చేసేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 20వ తేదీన పోలింగ్ జరగనుంది. దీంతో ప్రధాన పార్టీల్లోని ఆశావహులు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ సీటు పొందేందుకు రాష్ట్ర స్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. ఈ 5 సీట్లలో కాంగ్రెస్‌కు 4 దక్కే అవకాశం ఉంది. 4 ఎమ్మెల్సీలు గెలిచే అవకాశం ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల తాకిడీ ఎక్కువైంది. టిక్కెట్ కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎమ్మెల్సీ రేసులో జీవన్ రెడ్డి, జగ్గారెడ్డి, వేం నరేందర్ రెడ్డి,



సామ రామ్మోహన్ రెడ్డి, జట్టి కుసుమ కుమార్, కుమార్ రావు, హర్కార వేణు గోపాల్ రావు, అంజన్ కుమార్ యాదవ్, చరణ్ కౌశిక్, సునీతా రావు, సరితా యాదవ్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరంతా పార్టీ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వరి ప్రయత్నాలు ఎలా ఉన్నా.. ఎమ్మెల్యే కోటాలో టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డికి ఎమ్మెల్సీ కన్ఫామ్ అయినట్లు సమాచారం అందుతోంది. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గా, పార్టీ అధికార ప్రతినిధిగా ఎదిగారు సామ. అడ్వకేట్‌గా, మీడియా స్పోక్స్‌పర్సన్‌గా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో సామ కృషి కూడా ఉందని ఆ పార్టీ నాయకులే అంటున్నారు. బలమైన బీఆర్ఎస్ పార్టీ నేతలను తన వాగ్ధాటితో ఎదుర్కొని.. ప్రజల్లో నాటి ప్రభుత్వ తీరును, అరాచకాలను, అక్రమాలను ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. యువ నాయకుడిగా.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ వచ్చిన సామకు ఎమ్మెల్సీ ఇస్తే పార్టీకి మరింత ప్రయోజనం చేకూరుతుందంటున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సారథ్యంలో పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారు. యువతకు అవకాశాలు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ మరింత బలపడే అవకాశం అధికంగా ఉంటుంది. అందుకే.. రాష్ట్రంలోనూ యువ నాయకులను పార్టీ ప్రోత్సహిస్తోంది. అందులోనూ సామా రామ్మోహన్ రెడ్డి చాలా నేర్పరి. బీఆర్ఎస్‌లోని అగ్ర నాయకులను సైతం ఎదుర్కొన్న రాజకీయ చతురత కలిగిన నాయకుడు. ఇలాంటి నాయకుడికి ఎమ్మెల్సీ ఇస్తే.. యువతకు మంచి సందేశం పంపినట్లు అవుతుందని పార్టీలోని యువ నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం టీపీసీసీ మీడియా కమిటీ ఛైర్మన్‌గానే.. విపక్ష నాయకులను చెడుగుడు ఆడుకుంటున్న సామకు.. ఎమ్మెల్సీ ఇస్తే మరింత బలం చేకూరుతుందని అంచనా వేస్తున్నారు. కష్ట సమయాల్లోనూ కాంగ్రెస్‌కు అండగా ఉంటూ.. కాంగ్రెస్ అధికారి ప్రతినిధిగా సేవలందించిన సామకే ఎమ్మెల్సీ ఇవ్వాలని పార్టీలోని యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. సామకు ఎమ్మెల్సీ ఇస్తే.. పార్టీలో యువతను మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలఆర్థికాభివృద్ధి ప్రత్యేక చర్యలు

**మహిళలను వ్యాపారులను చేసేందుకు ప్రణాళికలు**

**మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు : మంత్రి సీతక్క**

హైదరాబాద్,మార్చి 07, ఆంధ్ర ప్రగతి :- మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుందని, అన్ని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అదానీ అంబానీలకు ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నామని ఉద్ఘాటించారు. త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టామని తెలిపారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, విద్యార్థులు, సిబ్బంది, సెర్ప్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపీఎంలు హాజరయ్యారు. ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్‌ను సీతక్క ప్రారంభించారు. పారిశ్రామిక రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను మంత్రి సీతక్క సన్మానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. అన్ని రంగాల్లో మహిళలకు సమాన



అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది. భూగర్భం నుంచి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి. మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం. మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్‌లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు.కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు.ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి. లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో ఆవలోకనం చేసుకోవాలి. మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి. లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం. శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి.వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు. మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి' అని మంత్రి సీతక్క తెలిపారు. 'ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది. మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం. అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం. లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది. మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించాం. రూ. 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. రూ.22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాం. మహిళా తన కాళ్ల మీద తాను నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో బలమైన శక్తిగా ఎదగాలి.రాజ్యాలు సొంతగా పాలన చేసేలా మహిళలు ఎదగాలి. మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు. పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు. మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది. వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తాం" అని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# శ్రీవిద్య చదువుకు కేటీఆర్ అండ..

**రెండేళ్ల ఫీజు చెల్లింపు**

హైదరాబాద్,మార్చి 07, ఆంధ్ర ప్రగతి :- సరైన పత్రాలు లేకపోవడం హైదరాబాద్ సనత్ నగర్ దాసారం బస్తీకి చెందిన మల్లెల శ్రీవిద్య అడ్మిషన్‌ను స్కూల్ యాజమాన్యం రద్దు చేసింది. బాగా చదువుకోవాలని ఆశపడ్డ శ్రీవిద్యకు ఆధార్ రూపంలో ఎదురైన సమస్య గురించి పత్రికలో వచ్చిన వార్తకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్




కేటీఆర్ స్పందించారు. తన కార్యాలయ సిబ్బందిని శ్రీవిద్య ఇంటికి పంపించి తల్లిదండ్రులతో మాట్లాడించారు. ఆధార్, బర్త్ సర్టిఫికేట్ ఇప్పించడంలో సహాయం చేస్తామన్నారు. ఇంతేకాదు శ్రీవిద్య తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి గురించి తెలుసుకున్న కేటీఆర్, ఆమె చదువు ఆగిపోవద్దనే ఉద్దేశంతో రెండు సంవత్సరాల స్కూల్ ఫీజును చెల్లించారు. భవిష్యత్తులో శ్రీ విద్య చదువుకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని చెప్పారు. కేటీఆర్ చొరవతో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి అవసరమైన సర్టిఫికెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.తమ సమస్య గురించి తెలుసుకుని శ్రీవిద్య జీవితానికి కొత్త వెలుగు అందించిన కేటీఆర్‌కు చిన్నారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. పత్రికలో వార్త వచ్చిన తరువాత అధికారులు నామమాత్రంగానే స్పందించారని చెప్పారు. రెండు సంవత్సరాల ఫీజు ముందే కట్టడంతో పాటు భవిష్యత్తులోనే శ్రీవిద్య చదువుకు అయ్యే పూర్తి ఖర్చును భరిస్తానన్న కేటీఆర్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు.

.................................................................................

# తెలంగాణలో 21మంది ఐపీఎస్‌ల బదిలీ

హైదరాబాద్,మార్చి 07, ఆంధ్ర ప్రగతి :- :తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బదిలీ ఐన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం కల్పించారు. మిగిలిన 14 మంది ఎస్పీలను కూడా బదిలీ చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలంను నియమించారు. బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా గౌస్ ఆలం, అదనపు డీజీ (పర్సనల్)గా అనిల్ కుమార్. అలాగే ఎస్పీఎఫ్ డైరెక్టర్‌గా కూడా అదనపు బాధ్యతలు. సీఐడీ డీజీగా ఎం.శ్రీనివాసులు, వరంగల్ కమిషనర్‌గా సన్‌ప్రీత్ సింగ్, నిజామాబాద్ కమిషనర్‌గా సాయి చైతన్య, రామగుండం కమిషనర్‌గా అంబర్ కిషోర్, ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధు శర్మ, భువనగిరి డీసీపీగా అకాంక్ష యాదవ్, మహిళా భద్రతా విభాగం ఎస్పీగా చేతన, నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్, కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర, సంగారెడ్డి ఎస్పీగా పారితోష్ పంకజ్‌లు బదిలీ అయిన వారిలో ఉన్నారు.

.................................................................................

# బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకులపై కేసీఆర్ సమీక్ష

**ఏప్రిల్ 27న జరిగే వేడుకలపై ప్రత్యేక సమావేశం**

**పార్టీ ముఖ్యనేతలకు దిశానిర్దేశం**

హైదరాబాద్,మార్చి 07, ఆంధ్ర ప్రగతి :- బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై పార్టీ నేతలతో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఏప్రిల్ 27న జరగబోయే బహిరంగ సభపై



పార్టీ నేతలతో కేసీఆర్ సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆవిర్భావ రజతోత్సవ వేడుకలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసంలో జరిగిన ఈ సన్నాహక సమావేశానికి కేటీఆర్, హరీశ్‌రావు, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, కేఆర్ సురేశ్, బండా ప్రకాశ్, సబితా ఇంద్రారెడ్డి, కవిత, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వినోద్ కుమార్, ఎర్రబెల్లి దయాకర్ రావు, లక్ష్మారెడ్డి, పద్మారావు గౌడ్, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేశపతి శ్రీనివాస్, శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.


# ఎక్సైజ్ కార్యాలయంలో రభస...

## నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యేపై హైకమాండ్ ఫైర్

**ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్యెలే చదలవాడ**

**వినతి పత్రాన్ని పరిశీలిస్తామని కమిషనర్ చెప్పినా మాట వినని ఎమ్మెల్యే**

**సీరియస్ గా పరిగణిస్తున్న టీడీపీ అధిష్ఠానం**



నరసరావుపేటమార్చి 07, ఆంధ్ర ప్రగతి :-

ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో నానా హంగామా చేసిన నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుపై పార్టీ అధిష్ఠానం మండిపడింది. అరవిందబాబు నిన్న ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి, అక్కడ తన విపరీత చేష్టలతో రభస సృష్టించారు. ఆ సమయంలో ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ కార్యాలయంలో లేరు.

కాగా, ఎమ్మెల్యే అరవిందబాబు కమిషనర్ ఛాంబర్ లోకి వెళ్లి ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించారు. సోఫాలో కొంత సేపు కూర్చుని, ఆపై నేలపై పడుకుని అధికారులను హడలెత్తించారు. అధికారులు తాను చెప్పినట్టు చేయాలన్నారు. అసలేం జరిగిందంటే... నరసరావుపేట ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న 10 మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగించి, వారి స్థానంలో తాను చెప్పిన వారిని నియమించాలని ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ కు ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వినతిపత్రం ఇచ్చారు. అప్పుడు సమయం మధ్యాహ్నం ఒంటి గంట. తాను మరో గంటలో వస్తానని, అపాయింట్ మెంట్ ఆర్డర్స్ రెడీగా ఉంచాలని హుకుం జారీ చేశారు. వినతి పత్రాన్ని పరిశీలించాల్సి ఉందని కమిషనర్ చెప్పినా, ఎమ్మెల్యే వినిపించుకోలేదు. అక్కడ్నించి వెళ్లిపోయి మళ్లీ 3 గంటల సమయంలో కమిషనర్ కార్యాలయానికి వచ్చారు. ఆ సమయంలో కమిషనర్ నిశాంత్ కుమార్ కార్యాలయంలో లేరు. దాంతో అరవిందబాబు రచ్చ చేశారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఫోన్ చేసినా అరవిందబాబు నుంచి స్పందన లేదు. ఆఖరికి మంత్రులు, ఎమ్మెల్యేలు ఫోన్ చేసినా అరవిందబాబు వారికి బదులివ్వలేదు.

చివరికి కమిషనర్ నిశాంత్ కుమార్ కార్యాలయానికి వచ్చి... రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలంటూ నరసరావుపేట ఐఎంఎల్ డిపో మేనేజర్ కు ఆదేశాలు ఇవ్వడంతో అరవిందబాబు సంతృప్తి చెంది అక్కడ్నించి నిష్క్రమించారు.

అరవిందబాబు దాదాపు 3 గంటల పాటు కమిషనర్ కార్యాలయంలో చేసిన రభస టీడీపీ హైకమాండ్ దృష్టికి వెళ్లింది. ఇంత రచ్చ ఎందుకు చేయాల్సి వచ్చిందో వివరణ ఇవ్వాలని నరసరావుపేట ఎమ్మెల్యేని ఆదేశించింది.

# సునీల్ ఛెత్రి మళ్లీ వచ్చేస్తున్నాడు



## రిటైర్మెంట్ వెనక్కి తీసుకున్న ఫుట్‌బాల్ ఆటగాడు

భారత ఫుట్‌బాల్ లెజెండరీ ప్లేయర్ సునీల్ ఛెత్రి తన రిటైర్మెంట్ నిర్ణయంపై యూ టర్న్ తీసుకున్నాడు. మళ్లీ జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రకటించాడు. ఫిఫా ఆధ్వర్యంలో ఈ నెలలో జరగనున్న అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఛెత్రి మళ్లీ బరిలోకి దిగనున్నాడు. ఈ మేరకు ఆల్ ఇండియా ఫుట్‌బాట్ ఫెడరేషన్ సోషల్ మీడియాలో ప్రకటించింది. ఫిఫా ఆధ్వర్యంలో ఈనెలలో 'ఇంటర్నేషనల్ విండో' జరగనుంది. పలు టోర్నీల్లో క్వాలిఫై అవ్వడం కోసం దీన్ని నిర్వహిస్తారు. ఈ నెల 19న మాల్దీవులతో జరగనున్న ఫ్రెండ్లీ మ్యాచ్‌లో భారత్ జట్టు ఆడనుంది. ఇక 2027లో జరగనున్న %ూఖీజ% ఆసియా కప్‌లో అర్హత సాధించేందుకు భారత జట్టు ఈనెల 25న బంగ్లాదేశ్‌తో తలపడనుంది. కాగా, ఈ స్టార్ ఆటగాడు గతేడాది జూన్‌లో అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికాడు. చివరిసారిగా 2024 ఫిఫా వరల్డ్‌కప్ క్వాలిఫైయర్స్‌లో జూన్ 6న కువైట్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇక ఆ తర్వాత ఇండియన్ సూపర్ లీగ్‌లో బెంగళూరు ఎఫ్‌సీ తరఫున ఆడుతున్నాడు. 19 ఏళ్ల పాటు జాతీయ జట్టుకు సుదీర్ఘంగా ఆడిన సునీల్ ఛెత్రి తన కెరీర్‌లో ఎన్ని అత్యుత్తమ రికార్డులు నమోదు చేశాడు. భారత్ తరఫున అత్యధిక గోల్స్ (95) చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఓవరాల్‌గా ప్రపంచవ్యాప్తంగా అత్యధిక గోల్స్ చేసిన లిస్ట్‌లో ఛెత్రి నాలుగో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు ఈ జాబితాలో పోర్చుగల్ లెజెండ్ క్రిస్టియానో రొనాల్డో (128 గోల్స్, 205 మ్యాచ్‌ల్లో) టాప్‌లో ఉండగా, ఇరాన్ ప్లేయర్ అలీ డే (108 గోల్స్, 148 మ్యాచ్‌ల్లో) రెండు, అర్జెంటినా స్టార్ లియోనల్ మెస్సీ (106, 180 మ్యాచ్‌ల్లో) మూడో స్థానంలో ఉన్నారు.

# టీమిండియాకు బిగ్ షాక్

## గాయంతో ఇబ్బంది పడుతున్న హార్దిక్ పాండ్యా

### ఛాంపియన్స్ ట్రోఫీ తుది పోరులో ఆడేది అనుమానం!?



ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. భారత జట్టు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయంతో ఇబ్బంది పడుతున్నాడని సమాచారం. సెమీ ఫైనల్ ఆస్ట్రేలియాతో జరుగుతున్న మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా కాలుకు గాయమైంది. హార్దిక్ పాండ్యా పరుగు తీయడానికి ప్రయత్నిస్తూ గాయపడ్డాడు. కాలు బెణికినట్లు తెలుస్తోంది. దీంతో అతడు మైదానంలో కొంత ఇబ్బంది పడుతూ కనిపించాడు. బ్యాటింగ్ చేస్తున్న సమయంలో కూడా హార్దిక్ అసౌకర్యంగానే ఉన్నట్టు కనిపించింది. ఆ సమయంలోనే పాండ్యాకు గాయం కాకూడదని భారత అభిమానులు అందరూ దేవుడిని ప్రార్థించారు. అనుకున్నట్టుగానే పాండ్యా మైదానంలో నిలదొక్కుకోవడంతో భారత్ సెమీ ఫైనల్‌లో సంచలన విజయం పొందింది. అయితే పాండ్యాకు గాయమైందని.. ఇప్పుడు ఆ గాయం తీవ్రమైనది తెలుస్తోంది. దీంతో న్యూజిలాండ్‌తో జరిగే ఫైనల్ మ్యాచ్‌కు హార్దిక్ దూరం కావాల్సి ఉంటుంది. గతంలో హార్దిక్ చీలమండ గాయంతో బాధపడ్డాడు. ఇప్పుడు అది మళ్లీ తిరగబెడుతుందేమో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. హార్దిక్ గాయంపై జట్టు యాజమాన్యం ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో అతడు ఛాంపియన్స్ ట్రోఫీ తుది పోరులో ఉంటాడా లేదా అన్నది ఇప్పుడు అనుమానంగా మారింది. వరుసగా నాలుగు మ్యాచ్‌లు గెలిచిన భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్‌లో టీమిండియా విజయం సాధించడంతో ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఫైనల్‌కు చేరుకుంది. మరోవైపు హోరాహోరీగా జరిగిన రెండో సెమీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఆదివారం టీమిండియాతో న్యూజిలాండ్ ఫైనల్‌లో తలపడనుంది. దుబాయ్ వేదికగా టీమిండియా, కివీస్ జట్లు పోటీ పడనున్నాయి. లీగ్ దశలో న్యూజిలాండ్‌ను ఓడించిన భారత్ ఫైనల్లోనూ అదే ఫలితాన్ని పునరావృతం చేస్తుందని భారత్ అభిమానులు భావిస్తున్నారు. లీగ్ దశలో ఎదురైన పరాభవానికి కసి తీర్చుకోవాలని న్యూజిలాండ్ ప్రణాళికలు రచిస్తోంది. మరి విజయం ఈ రెండు జట్లలో ఎవరిని వరిస్తుందో ఆదివారం వరకు వేచి చూడాల్సిందే!


# ఐపీఎల్ టికెట్ల విక్రయాలు ప్రారంభం..

### ఈనెల 22 నుంచి ఐపీఎల్ ప్రారంభం




ఐపీఎల్ జోష్ ప్రారంభమైంది. ఈనెల 22 నుంచి ప్రారంభమయ్యే మెగా టోర్నీ కోసం టికెట్ల అమ్మకాలు కూడా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నుంచి టికెట్లు అమ్మకాలు స్టార్ట్ చేసినట్లు సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం తెలిపింది. జొమాటో కు చెందిన డిస్ట్రిక్ట్ యాప్ లో ఈ టికెట్లను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. ప్రతి రెండు టికెట్లకుగాను ఒక జెర్సీని బహుమతిగా ఇవ్వనుంది. గత కొంతకాలంగా ఈ స్ట్రేటజీని ఫ్రాంచైజీ ఫాలో అవుతోంది. ఆన్ లైన్ లో టికెట్లు అమ్మకాలు జరుపుతుండగా, వీటిని ఫిజికల్ గా ఎక్కడ తీసుకోవాలో ఫ్రాంచైజీ తెలుపలేదు. దీనిపై కాస్త గందరగోళం నెలకొంది. అయితే త్వరలోనే దీనిపై స్పష్టత రానుందని తెలుస్తోంది. ఇక హైదరాబాద్ లో ఈనెల 23న రాజస్థాన్ రాయల్స్ తో తొలి మ్యాచ్ ను ఆడనుంది. అలాగే 27న లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్ లకు సంబంధించిన టికెట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ఫ్రాంచైజీ పేర్కొంది. ఇక గతేడాది రన్నరప్ సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బైడెన్ కార్స్ స్థానంలో వియాన్ ముల్డర్ ను జట్టులోకి తీసుకుంది. తను గాయపడటంతో ఈ మార్పు చేసినట్లు తాజాగా ఒక ప్రకటనలో ఫ్రాంచైజీ యాజమాన్యం తెలిపింది. ముల్డర్ సౌతాఫ్రికాకు మూడు ఫార్మాట్లలో ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. 18 టెస్టులు, 25 వన్డేలు, 11 టీ20లు ఆడిన అనుభవం ముల్డర్ సొంతం. ఇక బుధవారం న్యూజిలాండ్ తో జరిగిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో ముల్డర్ ఆడాడు.

# దేశానికి గర్వకారణం మహిళా క్రీడాకారులు





క్రీడా రంగంలో ఇటీవలే తెలంగాణకు చెందిన గొంగడి త్రిష తారాజువ్వలా దూసుకుని వచ్చారు. తన స్వయంకృషితో ఆమె అంతర్జాతీయ క్రికెట్‌లో రాణించారు. క్రీడారంగంలో మెరుపులు పూయిస్తున్న ఎందరో మహిళా క్రీడాకారులు భారత కీర్తిపతాకాన్ని ఎగురవేశారు. సానియా మిర్జా,సైనా నెహ్వాల్, పివి సింధు, మేరీ కోమ్,స్మృతి మందాన వంటి వారు ప్రస్తుత సమాజంలో ఇంకా తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు. వారు క్రీడారంగంలో చేస్తున్న కృషి భారత ఆత్మగౌరవాన్ని నిలబెట్టింది. క్రికెట్‌లో కూడా తమకు ఎదురు లేదని చూపుతున్నారు.ఇందులో తెలుగమ్మాయి పివి సింధు ఎన్నో అద్భుతాలతో రాణించి పద్మశ్రీని దక్కించుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణంతో మెరిసిన పి.వి.సింధు కృషి అభినందనీయం. ఆమె ఎలాంటి ప్రోత్సాహం లేకుండానే రాకెట్ పట్టి ఎంతో కఠిన దీక్షతో ఈ దశకు చేరుకుంది.ఈ యజ్ఞంలో ఆమె ఎక్కడా తడబాటుకు గురికాకుండా, ఆత్మస్థయిర్యం కోల్పోకుండా అప్రతిహతంగా ముందుకు సాగిన తీరు అభినందనీయం. ఇంతటి ఘనకీర్తి సాధించడానికి వ్యక్తిగతంగా ఆమె కష్టపడితే ఆమె కష్టానికి తల్లిదండ్రు లు, కోచ్ పుల్లెల గోపీచంద్ తోడ్పడ్డారు. అయితే ఆర్థికంగా కూడా ఆమె ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌షిప్ లో పోటీపడినా స్వర్ణం గెలవడం సింధుకు మరచిపోలేని అనుభూతిగా మిగిలింది. పక్కా ప్రణాళికతో సిద్ధమై అనుకున్నది సాధించి, విశ్వకిరీటాన్ని అందుకొన్న తొలి భారత క్రీడాకారిణిగా గణుతి కెక్కింది. 'రియో'తో మొదలైన జోరును ఇంకా కొనసాగిస్తున్న సింధు ప్రపంచ టోర్నీ స్వర్ణంతో తన స్థాయిని మరింత పెంచుకుంది. అయితే ఒలంపిక్స్ పట్టికలో మనం ఎప్పుడూ కింది నుంచి ఫస్ట్ ఉండడానికి ప్రయత్నిస్తున్నాం. సింధులాంటి వారు పతకాలు సాధించారంటే అందులో ప్రభుత్వాల ఘనకార్యం ఏమీ లేదు. త్రిష లాంటి వారు దూసుకు వచ్చినా వారి సొంత కష్టమే. కోనేరు హంపి ఇలా ఎందరో ఉన్నారు. వారు తమ సొంతంగా ఆట నేర్చుకుని మన పరవును నిలబెట్టేందుకు ప్రయత్నించారు. నిజానికి ముందునుంచే ప్రభుత్వాలు వీరిని ప్రోత్సహించి ఉంటే బంగారు కొండల్లా మెరిసేవారు. బేటీ బచావో..బేటీ పడావో నినాదంగా మారరాదు. వీరి స్ఫూర్తిగా తీసుకుని ఆడపిల్లలకు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించాలి. ఆడపిల్లల క్రీడలకు, విద్యకు ఉచిత సౌకర్యాలు, మినహాయింపులు ఇవ్వాలి. అలా చేయడం ద్వారా ఎందరినో తయారు చేసుకోవాలి. త్రిష సాధించిన విజయంతో దేశంలో మహిళా క్రికెట్‌కు మరింత ఊపు వస్తుందనడంలో సందేహం లేదు. సైనాకు తోడు సింధు, కశ్యప్, జ్వాల, అశ్విని లాంటి క్రీడాకారిణులు కూడా ప్రపంచ స్థాయికి ఎదగడంతో రాకెట్‌కు మరింత ఊపొచ్చింది.అలా అన్ని ప్రభుత్వాలు కూడాక్రీడాకారులను ప్రోత్సహించేలా నిర్ణయాలు ఉండాలి.

# ఫైనల్ మ్యాచ్ కోసం ఎదురుచూపు




దుబాయ్ వేదికగా మార్చి 09న టైటిల్ పోరు
భారత్- న్యూజిలాండ్ మధ్య తుది సమరం
అందరి దృష్టి విలియమ్సన్, విరాట్ పైనే..
చరిత్ర సృష్టించనున్న విరాట్ కోహ్లీ
ఫైనల్ పోరుకు వర్షం అడ్డంకి..

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ మ్యాచ్‌లో భారత్ న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ మార్చి 9న దుబాయ్‌లో జరుగుతుంది. ఇక్కడ టీం ఇండియా ఈ పోటీలో ఆడిన అన్ని మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఇది కాకుండా, భారత జట్టు తన చివరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను కూడా ఓడించింది. మొత్తం మీద, అనుభవం, నైతికత రెండింటిలోనూ రోహిత్ శర్మ సేన కివీస్ కంటే ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ ఫైనల్ మ్యాచ్ పాకిస్తాన్ గడ్డపై ఆడి ఉంటే, అది న్యూజిలాండ్‌కు లాభదాయకంగా ఉండేదని కొంతమంది చెబుతున్నారు. ఎందుకంటే, ఇటీవల బ్లాక్ క్యాప్స్ టీం పాకిస్తాన్ గడ్డపై వరుసగా 7 మ్యాచ్‌లను గెలిచింది. ఇది రికార్డు సమం చేయడం లాంటిది. ఫిబ్రవరి 2006 నుంచి జూన్ 2008 వరకు పాకిస్తాన్‌లో టీం ఇండియా వరుసగా 7 మ్యాచ్‌లలో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక రెండవ సెమీఫైనల్లో న్యూజిలాండ్ దక్షిణాఫ్రికాను 50 పరుగుల తేడాతో ఓడించి, ఫైనల్ చేరుకుంది. ఐసీసీ నాకౌట్ పోటీల ఫైనల్లో ఒత్తిడిని మెరుగ్గా నిర్వహించే జట్టు విజేత అవుతుంది. టీం ఇండియా ఐదుసార్లు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు అర్హత సాధించగా, న్యూజిలాండ్ మూడోసారి ఫైనల్‌కు చేరుకుంది. మార్చి 9న ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ తొలి సీజన్‌లో న్యూజిలాండ్‌పై ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి భారత జట్టుకు ఒక సువర్ణావకాశం ఉంది.న్యూజిలాండ్ సంచలనం రచిన్ రవీంద్ర ఇప్పటివరకు ఐదు వన్డే సెంచరీలు సాధించాడు. ఈ ఐదు సెంచరీలు ఐసీసీ టోర్నమెంట్లలో మాత్రమే వచ్చాయి. రవీంద్ర విషయంలో భారత జట్టు జాగ్రత్తగా ఉండాలి. దీనితో పాటు, ఇప్పటివరకు ఐసీసీ పోటీలలో నాలుగు సెంచరీలు సాధించిన కేన్ విలియమ్సన్ కూడా సవాలును అందించడానికి సిద్ధంగా ఉన్నాడు. ప్రస్తుత టోర్నమెంట్‌లో భారత్‌పై అద్భుతమైన ఇన్నింగ్స్ కూడా ఆడాడు. విలియమ్సన్, విరాట్ కోహ్లీ బ్యాట్స్ సరైన సమయంలో గర్జిస్తున్నాయి.





# రెండేళ్లు మహేష్ కి వనవాసం తప్పదు!

ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు. ఈ చిత్రంలో పృధ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహాలుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృధ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు. మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది. ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటింది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.

# కయాదు సెలబ్రిటీ క్రష్



ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. రీసెంట్ గా డ్రాగన్ మూవీతో ఆడియన్స్ ను అలరించిన ఈ అస్సాం బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో బాగా బిజీ అయిపోయింది. డ్రాగన్ మూవీలో కయాదు అందానికి, చిలిపితనానికి యూత్ మొత్తం ఫిదా అయిపోయారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. తక్కువ టైమ్ లోనే యూత్ మనసుల్ని కొల్లగొట్టి క్రష్ గా మారిన కయాదుకి సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా? రీసెంట్ గా తమిళనాడులోని ఓ ఈవెంట్ లో అమ్మడిని ఈ ప్రశ్న అడగ్గా అమ్మడు చెప్పిన ఆన్సర్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. తన సెలబ్రిటీ క్రష్ దళపతి విజయ్ అని, అందులో ఎలాంటి డౌట్ లేదని అమ్మడు తెలిపింది. దళపతి తన క్రష్ అని చెప్పిన కయాదు, విజయ్ సినిమాలన్నింటిలో తనకు తేరి సినిమా అంటే చాలా ఇష్టమని చెప్పింది. అంతేకాదు, అదే ఈవెంట్ లో కయాదు విజయ్ ఫేమస్ సాంగ్ అపిడి పోడే పొడే సాంగ్ కు స్టేజ్ మీద డ్యాన్స్ వేసి అలరించింది. దీంతో విజయ్ ఫ్యాన్స్ ఆ వీడియోను వైరల్ చేస్తున్నారు. డ్రాగన్ మూవీ ప్రమోషన్స్ టైమ్‌లో టాలీవుడ్ లో తనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే ఇష్టమని చెప్పిన సంగతి తెలిసిందే. ముగిల్ పేటె అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన కయాదు ఆ తర్వాత మలయాళంలో ఓ మూవీ చేసింది. అల్లూరి సినిమాతో టాలీవుడ్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన కయాదుకి ఆ సినిమా ఫ్లాప్ అవడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇప్పుడు డ్రాగన్ హిట్ అవడంతో అమ్మడికి ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం కయాదు, విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# క్యాన్సర్ పై శివరాజ్ కుమార్ డాక్యు మెంటరీ!



క్యాన్సర్ బారిన పడిన సెలబ్రిటీలు తిరిగి కోలుకున్న తర్వాత అవేర్ నెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొం టున్న సంగతి తెలిసిందే. మహమ్మారి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? క్యాన్సర్ రోగుల పట్ల ఎలా వ్యవహరించాలి? వంటి అంశాలపై ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు చేయాల్సిందంతా చేసారు. ఇటీవలే కన్నడ నటుడు శివ రాజ్ కుమార్ కూడా క్యాన్సర్ కి సంబంధించి విదేశాల్లో చికిత్స తీసుకుని కోలుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మహమ్మారిపై ఆయన పోరాటాన్ని తెలియజేసేలా ఓ డాక్యుమెంటరీకి సంకల్పించారు. ఇందులో వ్యాధి పట్ల అవగాహన కల్పించడం, బాధితుల్లో ధైర్యాన్ని నింపాలనే ఉద్దేశంతో డాక్యుమెంటరీ చేస్తున్నారు. అమెరికాలో చికిత్స తీసుకున్న సమయంలో డాక్టర్లు నాకెంతో అండగా నిలిచారు. క్యాన్సర్ పై నా పోరును డాక్యుమెంటరీ తీస్తే చాలా మందిలో ధైర్యాన్ని పెంచొచ్చు అని వారు భావించారు. ఈ విషయాన్ని నాతో చెప్పారు%-% అని శివరాజ్ కుమార్ అన్నారు. దీంతో సోషల్ మీడియా వేదికగా శివన్నను ఉద్దేశించి అభిమానులు పోస్టులు పెడుతున్నారు. క్యాన్సర్ జయించిన మీలాంటి వారు మరిన్ని అవేర్ నెస్ కార్యక్రమాలు చేపట్టాలని కోరుతున్నారు. సామాజిక సేవలో శివన్న ఫ్యామిలీ ముందుంటుందని చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికే ఎన్నో చారిటీలు నిర్వహిస్తున్నారు. అనాధ పిల్లలకు, వృద్ధులకు, విద్యార్థులకు తాము చేయాల్సిందల్లా చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో దివంగత నటుడు పునీత్ రాజు కుమార్ మరింత దాతృహృదయంతో వ్యవహరించేవారు. ఆయన మరణానంతరం కొందరు పిల్లల బాధ్యతల్ని నటుడు విశాల్ తీసుకున్న సంగతి తెలిసిందే.

# మన లైఫ్ లోకి మళ్లీ మాజీ లవర్ వస్తే!

కిరణ్ అబ్బవరం హీరోగా విశ్వ కరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా దిల్ రూబా. రుక్సార్ థిల్లాన్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా మార్చి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ లో భాగంగా దిల్ రూబా ట్రైలర్ ను రిలీజ్ చేసింది. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో కిరణ్ అబ్బవరం మీడియాతో పలు విషయాలను షేర్ చేసుకున్నారు. కిరణ్ సినిమాల్లో ఎప్పుడూ లేనంత యాక్షన్ ఈ ట్రైలర్ లో కనిపించడంతో యాక్షన్ హీరో అవాలనుకుంటున్నారా అని మీడియా అడిగిన ప్రశ్నకు తనకు యాక్షన్ హీరో అవాలనే డ్రీమ్ ఉన్నట్టు కిరణ్ తెలిపారు. దాని కోసం ఎంతో ట్రై చేశానని, అందరికీ నచ్చుతుందనుకున్నానని అన్నారు. అయితే తన కోరిక కోసం సినిమాలో ఎక్కడా యాక్షన్ ను పెట్టలేదని, కథలో భాగంగానే దిల్ రూబాలో యాక్షన్ ఉంటుందని కిరణ్ చెప్పారు. ఈ సినిమా కోసం సిక్స్ ప్యాక్ చేశానని కొందరనుకుంటున్నారని, అందులో ఏ మాత్రం నిజం లేదని, సిక్స్ ప్యాక్ అంత ఈజీగా వచ్చేయదని, 2027లో తాను ఓ సినిమాలో ఫిషర్ మ్యాన్ గా కనిపిస్తానని, ఆ సినిమా కోసం బాడీ ఫిట్‌నెస్‌పై ఫోకస్ చేస్తున్నా అని మాత్రమే చెప్పానని, అది అందరికీ వేరేలా అర్థమైందని కిరణ్ తెలిపారు. సినిమా రిలీజయ్యాక ఇందులోని సిద్ధూ క్యారెక్టర్ ను కొంతమంది ఫాలో అవుతారని, మన లైఫ్ లోకి ఎంతమంది వచ్చి వెళ్లిపోయినా మన క్యారెక్టర్ ను మనం మార్చుకోకూడదనే రూల్‌కు సిద్ధూ పాత్ర కట్టుబడి ఉంటుందని చెప్పిన కిరణ్, ఈ సినిమా చూశాక మన లైఫ్ లోకి మళ్లీ మాజీ లవర్ వస్తే బావుంటుందనే ఫీలింగ్ కలుగుతుందన్నారు. చాలా మంది దిల్ రూబా కరెక్ట్ టైమ్ లో రిలీజ్ అవడం లేదని, ఎగ్జామ్స్, ఐపీఎల్ మొదలయ్యే ముందు సినిమాను రిలీజ్ చేస్తున్నామంటున్నారని.. తమ సినిమాకీ, ఐపీఎల్ కు వారం గ్యాప్ ఉందని, ఆ టైమ్ చాలనుకున్నామని, టీమ్ అంతా డిస్కస్ చేసుకుని, సినిమాను ఇంకా పోస్ట్‌పోన్ చేయడం ఇష్టం లేకే ఇప్పుడు రిలీజ్ చేస్తున్నామని చెప్పారు. క మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత ఈ సినిమాలో అవసరమైన మేరకు ఓ 10% రీషూట్ చేశామని చెప్పిన కిరణ్, దిల్ రూబాకు క మూవీ సక్సెస్ ఎంతవరకు ఉపయోగపడుతుందనే విషయాన్ని అసలు ఆలోచించలేదని తెలిపారు. ఫ్యూచర్ లో రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో సినిమా చేస్తానని, ఆ సినిమా కోసం పంచె కడతానని చెప్తున్న కిరణ్ ప్రస్తుతం దానికి సంబంధించిన స్టోరీ డిస్కషన్స్



# సంక్రాంతి కంటెంట్ తో రవితేజ!



మాస్ మహారాజా రవితేజ తన కెరీర్‌లో ఎప్పుడూ వరుసగా సినిమాలను లైన్‌లో పెట్టే హీరోల్లో ఒకరు. కమర్షియల్ సినిమాలతో పాటు కొత్త జానర్‌లను ఎక్స్‌ప్లోర్ చేయడం కూడా ఆయన స్పెషాలిటీ. తాజాగా మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈసారి రవితేజ సంక్రాంతిని టార్గెట్ చేస్తూ పర్ఫెక్ట్ కంటెంట్ సినిమాను రంగంలోకి దింపనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమా పొంగల్ హిట్టుగా 300 కోట్లు రాబట్టింది. సంక్రాంతి టైమ్ లో మంచి ఫ్యామిలీ కామెడీ సినిమా పడితే ఎలా ఉంటుందో వెంకీ అనిల్ కాంబో నిరూపించింది. ఇక ఇప్పుడు అదే ఫార్ములాతో మాస్ రాజా కాంబో సెట్ చేస్తున్నట్లు టాక్. దర్శకుడు కిషోర్ తిరుమలతో రవితేజ ఒక సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించబోతోంది. అయితే ఈ సినిమాకు బీవీఎస్ రవి కథ అందించనున్నట్లు తెలుస్తోంది. వాంటెడ్, జవాన్ సినిమాలతో డిజాస్టర్ అందుకున్న దర్శకుడు రవి అంతకుముందు రైటర్ గా రవితేజ సినిమాలకు వర్క్ చేశాడు. ఇక ఇప్పుడు రవితేజను ఎట్రాక్ట్ చేసే కథ అందించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు రవితేజ నటించిన కమర్షియల్ ఎంటర్‌టైనర్ సినిమాల కంటే ఇది పూర్తిగా డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఉండనుందని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ సినిమా కథ ప్రత్యేకంగా నిలుస్తుందని ఇప్పటికే ఇండస్ట్రీలో చర్చ మొదలైంది. ఇంట్లో ఇల్లాలు, వంటంట్లో ప్రియురాలు – సంక్రాంతికి వస్తున్నాం.. లాంటి షేడ్స్ ఉన్న కథ అనే టాక్ వస్తోంది, అది సరైన కమర్షియల్ ట్రీట్మెంట్‌తో రాబోతుందని అంటున్నారు. ఓ వ్యక్తి కుటుంబ జీవితం, అతని రొమాంటిక్ కోణం, ఈ రెండింటి మధ్య వచ్చే మజా, ఎమోషన్స్, కన్ఫ్లిక్ట్‌ను కిషోర్ తిరుమల తన స్టైల్‌లో చూపించబోతున్నారని సమాచారం. కిషోర్ తిరుమల గతంలో రామ్‌తో 'నేను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగీ' వంటి ఎమోషనల్, ఫీల్-గుడ్ ఫిల్మ్స్ చేశారు. అలాగే రవితేజతో గతంలో 'రామారావు ఆన్ డ్యూటీ' సినిమాకు స్క్రిప్ట్ అందించిన బీవీఎస్ రవి, ఈసారి డిఫరెంట్ స్టోరీతో వచ్చారని తెలుస్తోంది. రవితేజకి కొత్త యాంగిల్ చూపించేలా ఈ కథ ఉండబోతోందని టాక్. ఇక ఈ సినిమా సంక్రాంతి 2026 విడుదలకు సిద్ధమవుతోందని సమాచారం.